




RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 104 | శనివారం 17 - 5 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 104 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 17 SATURDAY MAY 2025 PAGES : 8 Rs :2-00


## రికార్డు సృష్టించేలా విశాఖలో అంతర్జాతీయ యోగా డే



అమరావతి: రికార్డు సృష్టించేలా విశాఖలో అంతర్జాతీయ యోగా డే నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు.మే 21 నుంచి జూన్ 21 వరకు యోగా మంత్ పాటించాలన్నారు. జూన్ 21న విశాఖలో ప్రధాని మోదీ పాల్గొనే అంతర్జాతీయ యోగా డే కార్యక్రమం నిర్వహణపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామం, వార్డులో కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. నెల రోజుల పాటు యోగా ప్రాక్టీస్ చేసిన వారికి సర్టిఫికెట్ ఇవ్వాలన్నారు. విశాఖలో లక్షల మందితో కలిసి ప్రధాని మోదీ యోగాసనాలు వేస్తారని, ఆర్‌కే బీచ్ నుంచి సముద్రతీరం పొడవునా లక్షల మందితో యోగా డే నిర్వహించనున్నట్టు వెల్లడించారు. యోగా డే అనంతరం కూడా రాష్ట్రంలో యోగా సాధన ఒక వ్యాపకంగా మారాలని సీఎం అన్నారు.

## రష్యా.. ఆమోదించలేని డిమాండ్లు పెడుతోంది! - ఉక్రెయిన్

న్యూఢిల్లీ : మూడేళ్లుగా కొనసాగుతున్న రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి (%ఖఎత్మీఖఱఅవ జతీఱఅఱం%) ముగింపు పలికే చర్యల్లో భాగంగా ఇరు దేశాల మధ్య నేడు శాంతి చర్చలు మొదలయ్యాయి.ఈ సందర్భంగా ఆమోదించలేని డిమాండ్లను రష్యా ప్రతిపాదించిందని ఉక్రెయిన్ ఆరోపించింది. ఏ విధమైన పురోగతి లేకుండానే నేటి చర్చల నుంచి వెళ్లిపోవాలనే ఉద్దేశంతోనే రష్యా బృందం ఇలా వ్యవహరిస్తున్నట్లు కనిపిస్తోందని పేర్కొంది.అమెరికా, ఈయూతోపాటు ఇతర దేశాలు ప్రతిపాదించినట్లుగా కాల్పుల విరమణ తక్షణం అమల్లోకి రావడం, దౌత్యానికి ఓ మార్గం సుగమం చేయడంపై తాము దృష్టి పెట్టామని ఉక్రెయిన్ వర్గం పేర్కొంది. కాల్పుల విరమణను పూర్తి స్థాయిలో అమలు చేయాలంటే తమ నియంత్రణలో ఉన్న భూభాగం నుంచి బలగాలను ఉపసంహరించుకోవాలని రష్యా కోరుతోందని తెలిపింది. అయితే, ఇవన్నీ గతంలో చర్చకు రాలేదని వెల్లడిం చింది.రష్యా-ఉక్రెయిన్ మధ్య తొలిసారిగా ముఖాముఖి శాంతి చర్చలు మొదలయ్యాయి. ఇందుకు ఇస్తాంబుల్ వేదికైంది. తుర్కియే మధ్యవర్తిత్వంతో ఇవి కొనసాగుతున్నాయి. ఉక్రెయిన్ తరఫున రక్షణ మంత్రి రుస్తెమ్ ఉమెరోవ్ నేతృత్వంలోని బృందం ఇందులో పాల్గొనగా.. రష్యా నుంచి అధ్యక్షుడి ప్రతినిధి వ్లాదిమిర్ మెడిన్‌స్కీ పాల్గొన్నారు. అయితే, ఈ చర్యలకు పుతిన్ దిగువస్థాయి అధికార బృందాన్ని పంపించి పెద్ద తప్పిదం చేశారని నాటో చీఫ్ మార్క్ రుట్టే విమర్శించారు.ఈ చర్చలకు రష్యా అధ్యక్షుడు పుతిన్ మాత్రం హాజరు కాలేదు. దీంతో మూడేళ్లకుపైగా చేస్తున్న ఈ యుద్ధంలో తక్షణ పురోగతి



పెద్దగా ఉండకపోవచ్చని అధికారులు, విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో కీలక ప్రకటన చేసిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. త్వరలోనే తాను పుతిన్ తో నేరుగా భేటీ అవుతానని చెప్పారు.

## విజయవాడలో తిరంగా ర్యాలీ..

### హాజరైన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్




విజయవాడ: నగరంలో వేలాది మందితో భారీ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన సందర్భంగా ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి బెంజిసర్కిల్ వరకు ర్యాలీ సాగింది.ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, భాజపా ఏపీ అధ్యక్షురాలు పురందేశ్వరి, రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు, ఎంపీలు, ఎమ్మెల్యే, భాజపా, తెదేపా, జనసేన నాయకులు, నగరవాసులు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు. జాతీయ సమైక్యత, సమగ్రత చాటేలా విద్యార్థులు గీతాలాపన చేశారు.

**ఉగ్రవాదంపై పోరాడుతున్న సైనిక దళాలకు సెల్యూట్: చంద్రబాబు**

జాతీయ జెండా చూడగానే దేశభక్తి, ఉద్వేగం ఉప్పొంగుతాయని సీఎం చంద్రబాబు అన్నారు. "మహిళల సిందూరం తుడిస్తే ఏం జరుగుతుందో ఆపరేషన్ సిందూర్ చెప్పింది. ఉగ్రవాదులు ఈ దేశంపైకి కన్నెత్తి చూడకుండా జవాబిచ్చాం. దేశ ప్రజలంతా సైనిక దళాల పరాక్రమం చూశారు. వారి భూ భాగంలోకి వెళ్లి ఉగ్రతండాలను ధ్వంసం చేశాం. దేశ రక్షణలో పాతికేళ్ల కుర్రాడు మురళీ నాయక్ మనకు స్ఫూర్తి. ఉగ్రవాదులు ఎక్కడ ఉన్నా అంతం చేయాలని మోదీ సంకల్పం తీసుకున్నారు. భారత్‌పై దాడి చేస్తే అదే వారికి చివరి రోజు అవుతుంది. మీ కుట్రలు, కుతంత్రాలు భారత్‌ను ఏమీ చేయలేవు. దేశానికి సరైన సమయంలో సరైన నాయకుడు మోదీ ఉన్నారు" అని చంద్రబాబు అన్నారు.

**దాడులు చేస్తే చూస్తూ ఊరుకోం: పవన్ కల్యాణ్**

"భారత్‌లో జరిగిన ఉగ్రదాడులన్నింటిలో పాకిస్థాన్ హస్తం ఉంది. వారి దేశాన్ని పాలించుకోలేక.. అభివృద్ధి చెందుతున్న భారత్‌లో కల్లోలం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. దేశ విభజన జరిగినప్పటి నుంచి మనపై అనేక దాడులు జరిగాయి. దేశంలోని వివిధ నగరాల్లో పేలుళ్లకు పాల్పడింది. భారత్ అభివృద్ధిని చూసి పాకిస్థాన్ అసూయతో రగిలిపోతోంది. మన దేశం అభివృద్ధి చెందుతుంటే తట్టుకోలేక శత్రుదేశం అనేక దాడులు చేసింది. పోతే సైనికుడిగా పోవాలి అని మురళీ నాయక్ దేశం కోసం ప్రాణాలు అర్పించారు. దేశ భక్తి అంటే ఏంటో మురళీ నాయక్ చేసి చూపించారు. ఇలాంటి సమయంలో ప్రధాని మోదీకి అండగా ఉంటాం. దాడులు చేస్తే చూస్తూ ఊరుకోం. ఇది కొత్త భారతం అని పాకిస్థాన్ గ్రహించాలి. తిరంగా యాత్రలో పాల్గొన్న ప్రజలకు అభినందనలు" అని పవన్ కల్యాణ్ తెలిపారు.



## ఏపీ లిక్కర్ స్కామ్... సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు



న్యూఢిల్లీ : ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో సుప్రీంకోర్టు ఈరోజు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో కీలక నిందితులు ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిలకు ముందస్తు బెయిల్‌ను నిరాకరించింది. ఈ నేపథ్యంలో, ఈ ఇద్దరు దాఖలు చేసిన పిటిషన్లను కొట్టివేసింది. ప్రస్తుతం దర్యాప్తు కీలక దశలో ఉన్నందున బెయిల్ ఇవ్వడం కుదరదని న్యాయస్థానం తేల్చి చెప్పింది. ఇక, వీరికి గతంలో ఏపీ హైకోర్టు కూడా ముందస్తు బెయిల్ నిరాకరించిన విషయం తెలిసిందే. దాంతో హైకోర్టు తీర్పును ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. దీనిపై శుక్రవారం జస్టిస్ జేబీ పార్దీవాలా ధర్మాసనం విచారించింది. ముందస్తు బెయిల్ ఇస్తే విచారణాధికారి చేతులు కట్టేసినట్లు అవుతుందని న్యాయస్థానం పేర్కొంది. అందుకే బెయిల్ ఇవ్వలేమని స్పష్టం చేసింది.

## కాకాణికి సుప్రీంలో ముందస్తు బెయిల్ నిరాకరణ



దిల్లీ: క్వార్ట్జ్ అక్రమాల కేసులో మాజీ మంత్రి, వైకాపా నేత కాకాణి గోవర్ధన్‌రెడ్డికి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ఆయనకు ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది.క్వార్ట్జ్ అక్రమ తవ్వకాలు, రవాణా, నిబంధనలకు విరుద్ధంగా పేలుడు పదార్థాల వినియోగం తదితరాలపై పొదలకూరు పోలీసుస్టేషన్‌లో ఆయనపై ఫిబ్రవరిలో కేసు నమోదైంది. కాకాణి ప్రస్తుతం పరారీలో ఉన్నారు. గతంలో ఆయనకు ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు ఏపీ హైకోర్టు నిరాకరించింది.

## భూవివాదాల పరిష్కారానికి నక్షా కార్యక్రమం: నారాయణ



అమరావతి: రెవెన్యూ రికార్డుల అమలు, భూవివాదాల పరిష్కారానికి నక్షా కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఏపీ పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. భూరికార్డుల డిజిటలైజేషన్‌పై నిర్వహించిన జాతీయస్థాయి కార్యశాలలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో కలిసి మంత్రి నారాయణ పాల్గొన్నారు.పట్టణాల్లో పారదర్శక, సమర్థ పాలన కోసం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. "పైలట్ ప్రాజెక్టు కింద దేశంలోని 152 మున్సిపాలిటీల్లో భూసర్వే చేస్తారు. ఏపీలో 10 మున్సిపాలిటీలు ఎంపికయ్యాయి. 9.5 లక్షల ఆస్తులను సర్వే చేసి డిజిటలైజేషన్ చేస్తారు. ఇప్పటికే 8 మున్సిపాలిటీల్లో ఏరియల్ సర్వే పూర్తయింది. నక్షా పూర్తయితే ఆస్తుల వివాదాలకు చెక్ పెట్టొచ్చు"అని మంత్రి నారాయణ అన్నారు.

## ఇండియా కూటమిలో లుకలుకలు..

## చిదంబరం కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ : అధికార ఎన్డీఏ కూటమిని ఎదుర్కోవడమే లక్ష్యంగా ఏర్పడిన 'ఇండియా' కూటమి పటిష్టత, భవిష్యత్తు కార్యాచరణపై కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పి. చిదంబరం కీలక వ్యాఖ్యలు చేశారు. కూటమిలో సమన్వయ లోపం స్పష్టంగా కనిపిస్తోందని, అంతర్గత సమస్యలు ఉన్నాయని ఆయన చేసిన వ్యాఖ్యలు జాతీయ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి.ఇండియా కూటమి ప్రస్తుత పరిస్థితిపై చిదంబరం మాట్లాడుతూ.. "కూటమి అతుకులు కదులుతున్నట్టు, దారాలు ఊడిపోతున్నట్టు కనిపిస్తోంది. అయితే, దీన్ని సరిదిద్దడానికి ఇంకా సమయం ఉంది. తిరిగి బలోపేతం చేయవచ్చు" అని వ్యాఖ్యానించారు. కూటమిలోని భాగస్వామ్య పక్షాల మధ్య సరైన సమన్వయం లేకపోవడం, కీలకమైన సమావేశాలు జరగకపోవడం వంటి అంశాలపై ఆయన తన ఆందోళనను వ్యక్తం చేశారు.ఎన్డీఏ కూటమి ముఖ్యమంత్రులు తరచూ సమావేశమవుతూ వ్యూహరచన చేస్తున్న తీరును ప్రస్తావిస్తూ, ఇండియా కూటమిలో అలాంటి ప్రయత్నాలు కొరవడ్డాయని చిదంబరం పరోక్షంగా సూచించారు. ఎన్డీఏకు వ్యతిరేకంగా పటిష్టమైన వ్యూహంతో ముందుకు సాగాలంటే కూటమిలోని అన్ని పక్షాలు కలిసికట్టుగా చర్చలు జరపాల్సిన అవసరం ఉందని పలు పార్టీలు ఇప్పటికే డిమాండ్ చేస్తున్నాయి. జాతీయ స్థాయిలో ఒక సమావేశం ఏర్పాటు చేసి, ఉమ్మడి కార్యాచరణను రూపొందించాలన్న వాదనలు కూటమిలో వినిపిస్తున్నాయి.ఇలాంటి తరుణంలో కూటమిలోని కీలక నేత అయిన చిదంబరం స్వయంగా అంతర్గత సమస్యలపై పెదవి విప్పడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఆయన వ్యాఖ్యలు కూటమిలోని అసంతృప్తిని, సమన్వయ లోపాన్ని బహిర్గతం చేస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. రాబోయే రోజుల్లో ఇండియా కూటమి నేతలు ఈ సమస్యలను అధిగమించి, ఐక్యంగా ముందుకు సాగుతారో లేదో చూడాలి.

# పోలీస్ శాఖకు 3 డ్రోన్ లను బహూకరించిన దాతలు




బాపట్ల,మే 16 ( రాయల్ జర్నలిజం) పోలీస్ శాఖలో సాంకేతికతను వినియోగించుకొని సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు డ్రోన్లు ఎంతగానో దోహదపడతాయని బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. జిల్లా పోలీస్ యంత్రాంగం అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలను సులువుగా కట్టడి చేసేందుకు ఉపయోగపడే అత్యాధునిక %ణజీ× ాఱతీ 3ా% డ్రోన్ లను దాతలు శుక్రవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ సమక్షంలో మార్టూరు, బల్లికురవ, సంతమాగులూరు స్టేషన్ ల పోలీస్ అధికారులకు అందజేశారు. మార్టూరు గ్రానైట్ అసోసియేషన్ ప్రెసిడెంట్, సభ్యులు కలిసి మార్టూరు పోలీస్ స్టేషన్ కు డ్రోన్ ను బహూకరించారు. దానిని ఎస్పీ చేతుల మీదుగా మార్టూరు సిఐ శేషగిరిరావు అందుకున్నారు. బల్లికురవ మండలానికి చెందిన సూర్య డైరీ ప్రొప్రైటర్ ఇప్పర్ల అంజిరెడ్డి, సంతమాగులూరు మండలానికి చెందిన గడిపర్తి రామకృష్ణ లు బల్లికురవ సంతమాగులూరు స్టేషన్లకు డ్రోన్ లను బహూకరించారు వాటిని ఎస్పీ చేతుల మీదుగా సంతమాగులూరు సిఐ వెంకటరావు, బల్లికురవ ఎస్.ఐ నాగరాజు లు అందుకున్నారు. డ్రోన్లను బహూకరించిన దాతలను జిల్లా ఎస్పీ దుశ్శాలువాతో ఘనంగా సన్మానించి పోలీస్ శాఖ నుండి అభినందిస్తూ ప్రశంసా పత్రాన్ని



అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నేర నియంత్రణ, అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేసేందుకు డ్రోన్ లు ఎంతగానో దోహదపడతాయన్నారు. శాంతి భద్రతలను పరిరక్షించడంలో సాంకేతికత పాత్ర కీలకమన్నారు. పోలీసు శాఖలో డ్రోన్ ల వినియోగం భద్రతా వ్యవస్థను మరింత సమర్థవంతంగా మార్చిందన్నారు. పోలీసు సిబ్బంది వెళ్లలేని ప్రాంతాల్లోనూ డ్రోన్ ల సాయంతో నిఘా పెట్టడం ద్వారా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిని, పేకాట, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిని గుర్తించి తక్షణం ఆ ప్రదేశాలకు చేరుకొని చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తిన, రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్న ప్రదేశాలను డ్రోన్ ల ద్వారా త్వరగా గుర్తించడం ద్వారా వేగవంతంగా సహాయక చర్యలు నిర్వహించడంతో పాటు ట్రాఫిక్‌ను సమర్థవంతంగా నియంత్రించవచ్చునన్నారు. వీఐపీ ల బందోబస్తులలో, తిరునాళ్ళలు, ర్యాలీలు, ఊరేగింపులు జరిగే సమయాలలో డ్రోన్లను వినియోగించుకొని ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పర్యవేక్షించవచ్చునన్నారు. జిల్లా పోలీస్ శాఖ సాంకేతికను అందిపుచ్చుకొని మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు దోహద పడే డ్రోన్ లను దాతలు బహూకరించడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు, మార్టూరు ఇన్స్పెక్టర్ శేషగిరి రావు, సంతమాగులూరు సిఐ వెంకటరావు, బల్లికురవ ఎస్.ఐ నాగరాజు, ఐటి కోర్ ఎస్.ఐ నాయబ్ రసూల్, దాతలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వర్మీ కంపోస్టు అమ్మకం ద్వారా ఆదాయం పెంచాలి

## బాపట్ల డి.ఎల్.పి.ఓ,కుమార్ స్వామి



బాపట్ల,మే 16( రాయల్ జర్నలిజం) గ్రామంలోని ప్రతి కుటుంబం నుంచి తడి చెత్తని పొడి చెత్తని వేరువేరుగా సేకరించి వర్మీ కంపోస్టు, డ్రైవేస్టు అమ్మకాల ద్వారా పంచాయితీకి ఆదాయ వనరులు పెంచుకోవాలని బాపట్ల డివిజనల్ పంచాయతీ అధికారి కుమార స్వామి చెప్పారు. శుక్ర వారం ఈస్ట్ బాపట్ల పంచాయతీలోని నందిరాజు తోటలో గల ఎస్ డబ్ల్యు పి సి షెడ్ ని డిఎల్పిఓ తనిఖీ చేశారు. గ్రామంలో రోడ్ల పైన, బహిరంగ ప్రదేశాలలో చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని పంచాయితీ సిబ్బందికి సూచనలు చేశారు. పంచాయతీ కార్యదర్శి పల్నాటి శ్రీరాములు , షెడ్ మిత్రా కందుల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# గుండ్లకమ్మ నదిపై వంతెన నిర్మాణ పనులను పరిశీలించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవి

వినుకొండ,మే 16 ( రాయల్ జర్నలిజం)వినుకొండ మండలం అందుగుల కొత్తపాలెం వద్ద



గుండ్లకమ్మ నదిపై నిర్మాణంలో ఉన్న వంతెన పనులను ప్రభుత్వ చీఫ్ విప్, శాసనసభ్యులు జీవి ఆంజనేయులు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వంతెన నిర్మాణ పనుల పురోగతిని, నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించారు. ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వంతెన నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు



అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ వంతెన అందుగుల కొత్తపాలెం పరిసర ప్రాంతాల ప్రజలకు రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందని, ముఖ్యంగా వర్షాకాలంలో గుండ్లకమ్మ నది ఉధృతి కారణంగా తలెత్తే ఇబ్బందులను నివారిస్తుందని జీవి అన్నారు. వంతెన నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంత ప్రజల చిరకాల స్వప్నం నెరవేరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జీడీసీసీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు కూటమి నాయుకులు అధికారులు పాల్గొన్నారు.

# వినుకొండలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆధ్వర్యంలో తిరంగా యాత్ర







వినుకొండ,,మే 16( రాయల్ జర్నలిజం) పాకిస్తాన్ ఉగ్రమూకల పీచమణిచేందుకు భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడంతో ఎన్డీఏ పక్షాలు చేపట్టిన తిరంగా యాత్ర లో భాగంగా శుక్రవారం వినుకొండ మున్సిపల్ కార్యాలయం వద్ద నుండి ప్రారంభమైన తిరంగా యాత్రకు ప్రభుత్వ చీఫ్ విప్, శాసనసభ్యులు జీవి ఆంజనేయులు పాల్గొని ప్రారంభించారు. శివయ్య స్తూపం, కారంపూడి రోడ్డు, సురేష్ మహల్ రోడ్డు మీదగా తిరంగా యాత్ర మున్సిపల్ కార్యాలయం వద్దకు చేరుకుంది. కార్యక్రమంలో జీడీసీసీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యశాల ఆధ్వర్యంలో జాతీయ డెంగ్యూ దినోత్సవ వేడుకలు




కర్లపాలెం,మే 16( రాయల్ జర్నలిజం)జాతీయ డెంగ్యూ దినోత్సవ వేడుకల సందర్భంగా బాపట్ల జిల్లా కర్లపాలెం మండల ప్రభుత్వ వైద్యశాల నుంచి ఐలాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఆశా, ఆరోగ్య ,హాస్పిటల్ సిబ్బంది మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుహాన బేగం, సూపర్వైజర్ ఇస్సాకు, పి హెచ్ ఎన్ ప్రభావతి, హెచ్ వి ప్రభావతి, ఎం ఎల్ హెచ్ పి లు,ఏ ఎన్ ఎం లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఉపాధి హామీ పథకాన్ని వంద రోజులు కల్పించాలి



బాపట్ల,మే 16 ( రాయల్ జర్నలిజం) బాపట్ల పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో జరుగుతున్న ప్రజా దర్బార్ లో బాపట్ల ఎమ్మెల్యే వేగేశ్న నరేంద్ర వర్మ ని కలిసి నియోజకవర్గ దివ్యాంగులు సమస్యల మీద వినతి పత్రం అందించిన భావపురి సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు మరియు జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు. శుక్రవారం ఈ సందర్భంగా దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు మాట్లాడుతూ బాపట్ల నియోజకవర్గం పరిధిలోని దివ్యాంగులకు ఉపాధి హామీ పని పథకాన్ని వంద రోజులు కల్పించాలని,గత కొన్ని రోజుల క్రితం రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం ఆర్థిక సహాయం చేయడానికి లోన్లు అప్లికేషన్ పెట్టుకోమని ప్రకటన చేసి ఉన్నారు. బాపట్ల నియోజకవర్గం పరిధిలో ఉన్న దివ్యాంగులు లోన్ల కోసం అప్లికేషన్ పెట్టుకున్న ప్రతి ఒక కార్పొరేషన్ లో కూడా దివ్యాంగుల కు 2016 హక్కులు చట్టం ప్రకారం 100% 5%ఐదు శాతం రిజర్వేషన్లు లోన్లు ఇప్పించాలని, బాపట్ల నియోజకవర్గం పరిధిలో ఉన్న దివ్యాంగులకు ఉపకరణాలు అంటే చెవిటి మూగ మిషన్లో వీల్ చైర్స్ ట్రై సైకిల్స్ బ్యాటరీ వాహనాలు ట్రిక్స్ మూగ చెవుడు వారికి సెల్ఫోన్ వారికి అందించాలని,బాపట్ల నియోజకవర్గ పరిధిలో దివ్యాంగుల కోసం 10 సెంట్లు స్థలంలో దివ్యాంగుల కమ్యూనిటీ భవన్ ఏర్పాటు చేయాలని,బాపట్ల నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాల్లో ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ ప్రభుత్వ ఉద్యోగాల్లో 2016 హక్కుల చట్టం ప్రకారం ఐదు శాతం రిజర్వేషన్ అమలు చేయాలని,పైన దివ్యాంగుల సమస్యలు నెరవేర్చే మార్గం గా ఆలోచన చేయాలని ఎమ్మెల్యే వేగేశ్న నరేంద్ర వర్మ కు వినతి పత్రం అందజేశామ ని,గోగన ఆదిశేషు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల నాయ కులు కంది వెంకటరెడ్డి, వహౌలాలి, వీర్రాజు, నంంకర శ్రీనివాసరావు,పోతురాజు,జానీ భాష తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు ఛానల్ పనులు త్వరగా ప్రారంభించాలి

- విస్తరణ, భూసేకరణకు నిధులు విడుదల చేసిన ప్రభుత్వం
- భూసేకరణ సర్వే బాధ్యత కాంట్రాక్ట్ సంస్థ చేపట్టాలి
- జల వనరుల శాఖ అధికారుల సమావేశంలో పెమ్మసాని



గుంటూరు,మే 16 ( రాయల్ జర్నలిజం)గుంటూరు ఛానల్ విస్తరణ పనులను త్వరగా ప్రారంభించాలి. అలాగే పూసేకరణ సర్వే పనులతో పాటు త్వరితగతన పనులను ప్రారంభించాలి. అని గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడారు. గుంటూరు ఛానల్ అభివృద్ధి పనులలో భాగంగా ప్రభుత్వం విడుదల చేసిన నిధులకు తగ్గట్టుగా పనులు ప్రారంభించాలని సూచిస్తూ పెమ్మసాని తన క్యాంప్ కార్యాలయంలో ఇరిగేషన్ అధికారులతో గురువారం ప్రత్యేక సమావేశమయ్యారు. గుంటూరు, పల్నాడు ప్రాంతాలకు ఉపయోగపడేలా గుంటూరు ఛానల్ విస్తరణ అభివృద్ధి పనుల నిమిత్తం కేంద్రమంత్రి పెమ్మసాని చొరవతో 2025 - 26 బడ్జెట్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం విస్తరణ, భూసేకరణకు కలిపి రూ. 400 కోట్ల ను నిధు లను మంజూరు చేసింది. అందులో భాగంగా భూసే కరణకు రూ. 75 కోట్లను, విస్తం ణకు రూ. 96 కోట్లను నాలుగు విడతలుగా విడుదల చేస్తూ ప్రభుత్వం తాజాగా నిర్ణయం ప్రకటించింది. కాగా ప్రభుత్వం విడుదల చేసిన నిధులతో త్వరితగతిన విస్తరణ భూసేకరణ పనులను త్వరగా ప్రారంభించాలని పెమ్మసాని అధికారులకు స్పష్టం చేశారు. అలాగే భూసేకరణలో భాగంగా నాలుగు గ్రామాల్లో నిర్వహి ంచాలని సర్వే పనులను కాంట్రాక్టు సంస్థ చేపట్టాలని అధికారులకు ఆయన తెలియజేశారు ప్రభుత్వానికి అందించాల్సిన ప్రతిపాదనలు త్వరితగతిన పం పాలని, అభివృద్ధి పనులపై వ్యక్తిగత శ్రద్ధ తీసుకుని అధికారులు పనిచేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ చీఫ్ ఇంజనీర్ రాంబాబు,సూపర్



రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

# మధ్వసభ ఖ్యాతిని పెంచిన రాచూరి



కాకినాడ( రాయల్ జర్నలిజం)మే 16 : రాచూరి రాఘవేంద్ర స్వామి కారణజన్ముడిగా ప్రతి ఒక్కరూ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తారు. ఆధ్యాత్మిక పరంగా ఆయన తీసుకున్న అనేక నిర్ణయాలు అద్భుత ఫలితాలను సమాజానికి ఇచ్చింది అనడంలో అతిశయోక్తి లేదు. అనేకమంది పీఠాధిపతులు, సుధా పండితులు , అర్చక వృత్తిలో కొనసాగుతున్న ప్రముఖులు మరియు ఆచార్య స్థానంలో ఉన్న వారు సైతం రాచూరి రాఘవేంద్ర స్వామిని అభిమానించడం అంటే పూర్వజన్మ సుకృతంగా ప్రస్తావించవచ్చును. ప్రతి ఒక్కరిని గౌరవించడం ఆయనలోనే వ్యక్తిత్వానికి నిదర్శనం. మంచి కార్యదక్షత కలిగిన వ్యక్తిగా ప్రతి ఒక్కరూ కీర్తించడం అరుదైన విషయం. ఆయన లేని లోటు ఎవ్వరూ తీర్చలేరని నేటికీ భావించుకోవడం ఆయన చేసిన సేవలకు నిదర్శనం. సుమారు 150 సంవత్సరాల చరిత్ర కలిగిన కాకినాడ మధ్వ సభ గౌరవాన్ని పెంచడంలో కీర్తిశేషులు రాచూరి రాఘవేంద్ర స్వామి పుష్కరకాల కృషి స్వర్ణ యుగముగా ప్రస్తావించవచ్చును. అతి చిన్న వయసులో రాచూరి మధ్వసభ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలి ప్రయత్నమే కాకినాడలో ఆధ్యాత్మిక చరిత్ర తిరగ రాసిన ఘటన చోటుచేసుకుంది .శ్రీ ఉత్తరాది మఠాధిపతులు 1008 శ్రీ శ్రీశ్రీ సత్యాత్మ తీర్థ స్వామీజీ నీ కాకినాడకు ఆహ్వానం చేసి వారం రోజులపాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించడంలో రాచూరి చూపించిన ప్రత్యేక శ్రద్ధ తో మొత్తం కాకినాడ పేరు దశ దిశల మారిపోయిందనములో సందేహం లేదు. ఆయనకు కార్యదర్శిగా కోపల్లె శేషగిరిరావు జోడి కొత్త ఆధ్యాత్మిక చరిత్రను సృష్టించింది .ఆనాడు ప్రారంభమైన మధ్వసభ ఆధ్యాత్మిక కార్యక్రమాలు మరియు సుధా పండితుల ప్రవచనాలు కాకినాడ మధ్వ గృహస్థుల లో పరివర్తన తీసుకువచ్చి నిత్యము సంధ్యావందనము మరియు దేవతార్చన క్రమం తప్పకుండా నిర్వహిస్తూ గురువులకు సైతం అభిమానం కలిగించే విధంగా జరిగింది. శతాబ్దాల చరిత్ర కలిగిన చొల్లంగి ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో మధ్వ గురువుల మృతిక బృందావనాలు కలిగి ఉండటం కాకినాడ మధ్వ గృహస్థులకు గొప్ప వరం. శ్రీ సత్యాత్మ తీర్థ స్వామీజీ ఆదేశానుసారం క్రమం తప్పకుండా మధ్వ గురువుల ఆరాధన ఉత్సవాలు నిర్వహిస్తూ వారి అనుగ్రహం తో పాటు గురువుల ఆశీర్వాదాన్ని కాకినాడ ప్రజలకు అందించడంలో రాచూరి చూపించిన శ్రద్ధ ఎన్నటికీ మరువలేనిది .కాకినాడ ఆధ్యాత్మిక ప్రపంచానికి రాజు లాగా వ్యవహరిస్తూ ఎవరికీ ఏమి కష్టం వచ్చినా తాను ఉన్నానంటూ ధైర్యం చెబుతూ ప్రోత్సహించిన ఏకైక వ్యక్తి రాచూరి .రాచూరి రాఘవేంద్ర స్వామి ఏ నిర్ణయం తీసుకున్న కార్యదర్శి శేషగిరిరావు తో పాటు కమిటీ మొత్తం ఆమోదించడం మరియు ఆచరణలోకి తీసుకురావడానికి కలిసికట్టుగా కృషి చేయడం వంటి సంఘటనలు ఎవరు ఎప్పటికీ మరువలేనిది. శ్రీ సత్యాత్మ తీర్థ స్వామి నిర్వహించే చాతుర్మాస్య దీక్ష కార్యక్రమంలో క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం ఆయన పాల్గొనడమే కాక ఈ ప్రాంత మధ్వ గృహస్తులను తీసుకువెళుతూ అందరికీ గురువుల అనుగ్రహాన్ని ఇప్పించిన ధన్యజీవి రాచూరి.రాచూరి రాఘవేంద్ర స్వామి కి కుడి భుజంగా ఆమె ధర్మపత్ని లక్ష్మి ప్రతీ కార్యక్రమంలో అయిన వెంటనే ఉంటూ కార్యక్రమం విజయవంతానికి పూర్తిగా సహకరించడం ఆదర్శ దంపతులుగా ప్రతి ఒక్కరు కీర్తిస్తూ ఉంటారు .చాతుర్మాస్య ఆధ్యాత్మిక పర్యటనలో ఆయా ప్రాంతాలలో ఉన్న మధ్వ గురువుల మూల బృందావనాలతో పాటు ప్రముఖ పుణ్యక్షేత్రాల దర్శన కూడా అందరికీ చేయించి ఆ విశేషాలు కూడా ఎప్పటికీ మరువలేరు. ఆధ్యాత్మిక అనుభూతి ప్రతి ఒక్కరూ పొందారు. ఇటువంటి పర్యటనలను నిర్వహించడం ఎంతో కష్ట సాధ్యమైనప్పటికీ ఆనందంగా చేయడం రాచూరి లోనే ప్రథమ లక్షణం .చాతుర్మాస్య పూజా సమయంలో రాచూరి కుటుంబం నుండి స్వామీజీకి ప్రత్యేక కానుక ఇవ్వడం ఒక సంప్రదాయంగా పెట్టుకొని ఆచరించిన గొప్ప వ్యక్తి రాచూరి. ఆయన సోదరులు కూడా కలిసిమెలిసి ఆధ్యాత్మిక కార్యక్రమాల విజయవంతనికి కృషి చేయడం గొప్ప విషయం .శ్రీ స్వామీజీతో కలిసి నది స్నానం చేస్తున్న సమయంలో లక్ష్మీ సన్నిధానంగా పేర్కొనే బనమూరి శంఖం రాచూరి కి లభిస్తే దానిని గౌరవంగా గురువులకు సమర్పించగా దానిని మీ పూజా మందిరంలోనే ఉంచుకొని నిత్యము అర్చించుకోవాల్సిందిగా స్వామీజీ ఆశీర్వదించడం పూర్వజన్మ సుకృతంగా అందరూ ప్రస్తావించారు. ఎంతో కష్ట మైన బృహతి సహస్ర హోమాన్ని కాకినాడ మధ్వసభలో అందరి సహకారంతో శ్రీ సత్యాత్మ తీర్థ స్వామీజీ ఆశీస్సులతో సుధా పండితులు శ్రీ కానుగోవి వాసుదేవా చార్ స్వీయ పర్యవేక్షణలో రెండు రోజులు పాటు అద్భుతంగా నిర్వహించి ఈ ప్రాంత ప్రజలకు అరుదైన ఆధ్యాత్మిక సంపద మరియు అనుభూతిని రాచూరి రాఘవేంద్ర స్వామి అందించారు. కాకినాడ మధ్వసభ నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలను ప్రశంసిస్తూ మధ్వాచార్య శిలా విగ్రహాన్ని సుధా పండితులు కానుగోవి వాసుదేవా చార్ బహూకరించడం జరిగింది .ఆ విగ్రహానికి ప్రతి సంవత్సరం మధ్వ నవమినాడు అభిషేకాలు పూజలు నిర్వహిస్తున్నారు. గోదావరి జిల్లాలలో ఉన్న మధ్వ సంప్రదాయ ఆలయాల అభివృద్ధికి రాచూరి తనదైన సహకార అందిస్తూ ఆ ప్రాంతాల అభివృద్ధిలో అందరిని భాగస్వామ్యం చేస్తున్న గొప్ప నాయకత్వం లక్షణాలు చూడవచ్చు. ఐదు పదులు దాటిన రాచూరి రాఘవేంద్ర స్వామి పయనం శ్రీ తిరుమల వెంకటేశ్వర స్వామి పాదాలు నిలయమైన తిరుపతిలో జరగడం భగవంతుని ప్రేరణగా అందరూ గుర్తు చేసుకుంటూ అశ్రునైనాలతో శ్రద్ధాంజలి ఘటించడం ఎన్నటికీ మరువలేనిది. అరుదైన బ్రహ్మ కమలం తొలిసారిగా రాచూరి స్వగృహంలో విరిసినప్పుడు అందరినీ పిలిపించి అద్భుతాన్ని చూపించి దర్శన భాగ్యం కల్పించిన గొప్ప వ్యక్తి రాచూరి రాఘవేంద్ర స్వామి నీ బహుముఖ ప్రజ్ఞాశాలిగా పేర్కొనవచ్చును. మద్వ సభ కమిటీ సభ్యులు కోపల్లి శేషగిరి రావు, వేమగంటి రాము డాక్టర్ యాతగిరి పరశురామ్, రాచూరి శేషగిరి రావు మొదలైనవారు పాల్గొన్నారు

# జేసీ, కమిషనర్లకు బ్రాహ్మణ సంఘం కృతజ్ఞతలు



కాకినాడ, ( రాయల్ జర్నలిజం))మే 16 : స్థానిక శాంతినగర్ నమీపంలోని 8వ వార్డులో బ్రాహ్మణ కమ్యూనిటీహాలును పరిరక్షించాలని కోరుతూఈ నెల 12న కలెక్టరేట్ గ్రీవెన్సులో సంఘం తరపున ఫిర్యాదు చేయడం జరిగింది. అనం తరం ఇచ్చిన సమాచారం మేరకు మున్సిపల్ ఏఈ రవి స్థలాన్ని శుక్రవారం పరిశీలించారు. త్వరలో ప్రొక్లెయిన్ ద్వారా ఈ స్థలాన్ని పరిశుభ్రం చేసి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రహరీ నిర్మించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఎటువంటి ఆక్రమణలకు గురికాకుండా నంఘం ప్రతినిధుల కోరికమేర బోర్డును ఏర్పాటు చేస్తామన్నారు. గ్రీవెన్సులో ఇచ్చిన ఫిర్యాదుపై స్పందించి జేసీ ఆదేశాలమేరకు నగరపాలక సంస్థ కమిషనర్ త్వరితగతిన చర్యలు తీసుకోవడం పట్ల బ్రాహ్మణ సంఘ ప్రతినిధులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవన నిర్మాణానికి అవసరమయ్యే నిధులు మంజూరు చేస్తారనే ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం తరపున వీవీఎన్ ప్రకాశరావు, టీవీఎస్ సాయిసుబ్బారావు, వల్లూరి రామ్మోహన రావు పాల్గొన్నారు.

# ఎం టి ఎస్ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి

మండపేట( రాయల్ జర్నలిజం))మే 16 : చాలిచాలని వేతనాలతో జీవనం సాగిస్తున్న ఏం టి ఎస్ ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్ లను పరిష్కరించాలని ఏం టి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోటిపల్లి రాంబాబు పేర్కొన్నారు. పదవి విరమణ వయసు పెంచాలని కోరారు. ఇపుడు కేవలం 11 నెలల జీతం మాత్రమే ఇస్తున్నారని మే నెల జీతం ఇవ్వడం లేదని వాపోయారు. తమ సమస్యలను ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు దృష్టి కి తీసుకు వెళ్లి తమ కు న్యాయం చేయాలని మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు కు వినతిపత్రం అందజేశారు. మండపేట టిడిపి కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఈ వినతి పత్రాన్ని అందజేశారు.రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ వేగుళ్ళ జోగేశ్వరరావు కు తమ సమస్యలు వివరించారు. 1998 ఏం టి ఎస్ ఉపాధ్యాయుల ఇబ్బందులు రాంబాబు తెలిపారు. ఏం టి ఎస్ ఉపాధ్యాయులకు 60 సంవత్సరాల నుండి 62 ఏళ్లు కు పదవి విరమణ వయసు పెంచాలని కోరారు. 11 నెలల మాత్రమే వేతనం ఇస్తున్నారని పేర్కొన్నారు. 12 నెలల జీతం ఇవ్వాలని కోరారు. పదవి విరమణ తర్వాత కనీస ఫించన్ సౌకర్యం కల్పించాలని కోరారు. టి ఏ , డి ఏ సౌకర్యం




లేనందువల్ల సొంత మండలాల్లో పోస్టింగులు ఇప్పించాలని కోరారు. ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టిలో పెట్టలన్నారు. పరిష్కార మార్గం చూపించాలని ఎంటిఎస్ ఉపాధ్యాయులు కోరారు. ఈ కార్యక్రమం లో ఎం టి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోటిపల్లి రాంబాబు , జిల్లా సభ్యులు కృష్ణమూర్తి, సత్యమూర్తి, సింగ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

# పోలీసులకు ఫిజియోథెరపీ పై అవగాహన కల్పించిన డాక్టర్ యశ్వంత్



కాకినాడ ( రాయల్ జర్నలిజం)మే 16 : కాకినాడ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ ఆఫీస్ నందు పోలీసులకు ఫిజియోథెరపీ పై అవగాహన కార్యక్రమంలో డాక్టర్ యశ్వంత్ కె ఆదిరెడ్డి ఫిజియోథెరపీ యొక్క ప్రాముఖ్యతను మరియు నొప్పులు మరియు ఒత్తిడిని ఎలా నిరోధించాలో మెలకువలు మరియు తోటి పోలీస్ అధికారులకు ఆరోగ్య పరిస్థితుల గురించి మరియు వారి వారి సందేహాలను పోలీస్ అకాడమీ కి వివరించారు డాక్టర్ యశ్వంత్ ఫిజియోథెరపీ మెలుకువలు ఏ విధంగా చేయాలో చేసి చూపించారు ఈ కార్యక్రమంలో అదనపు పోలీస్ సూపర్డెంట్ శ్రీ శ్రీనివాస్ మరియు డిప్యూటీ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ శ్రీ హరి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి మేడమ్ ఫిజియో హబ్ ఫిజియోథెరపీ డాక్టర్ యశ్వంత్ ఇచ్చిన అవగాహనని అభినందించారు మరియు పోలీస్ అకాడమీకి ఫిజియోథెరపీ కి సంబంధించి మరిన్ని సేవలను అందించాలని కోరారు ఈ అవగాహనలో పోలీస్ డిపార్ట్మెంట్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఎంపీ సానా సతీష్ బాబు ప్రజాదర్బార్‌కి వినతుల వెల్లువ

కాకినాడ( రాయల్ జర్నలిజం))మే 16 : కాకినాడ జిల్లా ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు నేడు శుక్రవారం ఐదవ ప్రజాదర్బార్ ను రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయం వద్ద నిర్వహించారు పెద్దఎత్తున ప్రజలు పాల్గొని తమ సమస్యలను తెలిపారు ఈ రోజు 35 వినతులు స్వీకరించి వాటిలో అప్పటికప్పుడు 3 అర్జీలను అప్పటికప్పుడు పరిష్కరించామని క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ మేకా లక్ష్మణమూర్తి తెలియజేసారు ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు, నులుకుర్తి వేంకటేశ్వరరావు, తలాటం హరీష్,చింతపల్లి అర్జున్,ఆనంద్ న్యూటన్, డి ఆర్ యూ సి సి మెంబెర్ ముత్యాల అనిల్,బండి నరేంద్ర,యాళ్ళ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర జై కాపు సేన లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు లంకిశెట్టి బాలాజీ



మంగళగిరి( రాయల్ జర్నలిజం)మే 16 : ఆంధ్రప్రదేశ్ జై కాపు సేన రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షుడుగా లంకిశెట్టి బాలాజీ శుక్రవారం మంగళగిరిలో పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు బసవ చినబాబు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలశెట్టి కొండలరావు నియామక ఉత్తర్వులను లంకిశెట్టి కి అందజేశారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ రాష్ట్ర కాపు కార్పొరేషన్ కు తక్షణమే డైరెక్టర్లను నియమించాలని, పెండింగ్లో ఉన్న 2,000 కోట్ల రూపాయలను విడుదల చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఉప ముఖ్యమంత్రి కోనేదల పవన్ కళ్యాణ్ ను కోరారు. కాపులకి ఐదు శాతం రిజర్వేషన్ ఇస్తామన్న రాజశేఖర్ రెడ్డి, చంద్రబాబు నాయుడు హామీలను తక్షణమే అమలు చేయాలని బాలాజీ డిమాండ్ చేశారు.కాపు పేదలను చదువుకోవడానికి విద్యా దీవెన అందజేయాలని ప్రతిభ కలిగిన విద్యార్థులకు విదేశీ విద్యకు రుణాలు ఏర్పాటు చేయాలని బాలాజీ కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో మరియు నామినేషన్ పదవులలో కాపులకు జనాభా ప్రాతిపదికపై సీట్లు కేటాయించాలని బాలాజీ కోరారు.రాష్ట్ర స్థాయిలో ఏర్పడిన కమిటీలు జిల్లాల వారీగా మీటింగ్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని తద్వారా కాపుల ఐక్యతను మరింత పెంచే దిశగా కృషి చేస్తామని రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బసవ చిన్న బాబు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలశెట్టి కొండలరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి కాపులు పునాదిరాళ్లు అని అన్నారు. అన్ని పదవులలో కాపులకు సమచిత స్థానం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 13 జిల్లాలు చెందిన అధ్యక్షులు ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం లంకిశెట్టిని పలు జిల్లా కార్యవర్గ సభ్యులు సన్మానించారు.

# మఠ భవననిర్మాణ స్థలాన్ని పరిశీలించిన శిల్పి బృందం

రాజమండ్రి ( రాయల్ జర్నలిజం)మే 16 : శతాబ్దాలు చరిత్ర కలిగిన రాజమండ్రి ఉత్తరాది మఠ భవన పునర్నిర్మాణ కార్యక్రమాల నిమిత్తం నరసరావుపేటకు చెందిన శ్రీనివాస వర్మ శిల్పి స్థల పరిశీలన నిమిత్తం నగరానికి వచ్చారు. ఆయనకు ఉత్తరాది మఠ పురం నిర్మాణ కమిటీ సభ్యులు వివరాలను వివరించారు. అంతకముందు సుధా పండితులు మఠాధికారి విజయ సింహా ఆచార్ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా నరసరావుపేటలో రాతితో ఆలయ నిర్మాణాలను నిర్వహిస్తున్న శ్రీనివాస వర్మను కలిసి రాజమండ్రి ఉత్తరాది మఠం తాలూకు కొత్త భవనాలను నిర్మించాలన్న ప్రతిపాదనను తెలుపగా అందుకు వర్మ అంగీకరించి రాజమండ్రి విచ్చేశారని కందళం నరసింహారావు తెలిపారు. రాతి కట్టడాల లో మంచి నైపుణ్యం ఉన్న శిల్పి వర్మ అని అనేక ఆలయాలను నిర్మించిన దాఖలాలను తాము పరిశీలించామని వివరించారు. గోదావరి గట్టు ఉన్న రాజమండ్రి ఉత్తరాది మఠానికి చెందిన భవన సామర్థ్యాన్ని కాకినాడ జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయానికి చెందిన ప్రముఖ ఇంజనీర్లు పరిశీలించి తక్షణమే తొలగించాలని భవన సామర్థ్యం పూర్తిగా లోపించిందని వంద సంవత్సరాలకు పైగా నిర్మాణం జరిగినట్టుగా వారు ధ్రువీకరించారని నరసింహారావు వివరించారు. .ఈ విషయాన్ని మఠాధిపతులు శ్రీ సత్యాత్మ తీర్థ స్వామీజీ దృష్టికి తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందించారని మఠాధికారి విజయసింహచార్ నేతృత్వంలో నిర్మాణ కార్యక్రమాలకు స్వామీజీ చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని పటిష్టమైన నిర్మాణం జరగాలన్న ఆశయంతో పునర్నిర్మాణ కమిటీ తెలుగు రాష్ట్రాలలో



శిల్పుల వివరాలను పరిశీలించి చివరకు నరసారావు పేట కు చెందిన శిల్పి వర్మను కలిసామని నరసింహారావు వివరించారు. రాతి నిర్మాణ కట్టడాలు శ్రేష్టంగా ఉంటాయన్న భావన తో మరియు ఎంతో చరిత్ర కలిగిన గురువుల మూల బృందావనాలు ఇక్కడ ఉండడం దృష్ట్యా మరింత శ్రద్ధ తీసుకొని కట్టడాలను పూర్తి చేయాలన్న అభిప్రాయాన్ని వర్మ వ్యక్తం చేశారని త్వరలో నిర్మాణం తాలూకు స్కెచ్ రూపొందించి తీసుకొస్తానని తెలిపారని నరసింహారావు ప్రస్తావించారు. శిల్పి వర్మ బృందం మక ప్రాంగణంలో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి తో పాటు గురువుల బృందావనాలను దర్శించుకున్నారు. పవిత్ర గోదావరి తీరంలో ఉన్న ఇటువంటి ఆలయ భవన నిర్మాణాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తానని వర్మ తెలిపారు కార్యక్రమంలో చట్టి హనుమంతరావు, కందాల నరసింహారావు, సారంగి ఆదిత్య, ద్రోణం రాజు రామారావు, కృష్ణ ద్వైపాయన, న్యాపతి రవీంద్ర, రాచూరి కళ్యాణ్ చక్రవర్తి తో పాటు పలువురు పాల్గొన్నారు.

# పాపం.. ఎంత పని చేశార్రా.. ఇంటికి కూడా వెళ్లలేని పరిస్థితి..

హైదరాబాద్: గచ్చిబౌలిలో ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ నిరుద్యోగులను మోసం చేసింది. శిక్షణ పొందిన వారికి ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి.. ఒక్కొక్కరి నుండి రూ. 2 లక్షల కంటే ఎక్కువ వసూలు చేసి బోర్డు తిప్పేసింది. ఇంటి నుండి పనిచేసే ఉద్యోగాలు ఇస్తామని నమ్మించి నిలువునా దోచేసింది. బాధితులు కార్యాలయానికి వెళ్ళగా అది మూసివేయబడి ఉండటంతో మోసపోయినట్లు గుర్తించారు. ఈ వ్యవహారంలో దాదాపు 200 మంది బాధితులు ఉన్నారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.మన సమాజంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగానికి ఒక ప్రత్యేక స్థానం ఉంది. సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అంటే సమాజంలో, బంధువుల్లో ఒక గౌరవమైన స్థానం. పెళ్లి సంబంధాల్లో కూడా ఐటీ ఉద్యోగులకు ప్రాధాన్యత ఏర్పడింది. ఈ పరిస్థితిని కొందరు మోసగాళ్లు తమ స్వార్థానికి వాడుకుంటున్నారు. నేటి యువత ఐటీ ఉద్యోగం సంపాదించడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తోంది. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు హైదరాబాద్, బెంగళూరు లేదా విదేశాల్లో ఐటీ ఉద్యోగం చేయాలని కలలు కంటున్నారు. ఈ ఆశలను కొందరు మోసగాళ్లు సొమ్ము చేసుకుంటున్నారు.నకిలీ ఐటీ కంపెనీలు పుట్టుకొచ్చి ఉద్యోగాల పేరుతో నిరుద్యోగుల నుంచి లక్షల్లో డబ్బు వసూలు చేసి హఠాత్తుగా మాయమవుతున్నాయి. ఇలాంటి మోసాల వల్ల ఎంతోమంది యువత ఆర్థికంగా, మానసికంగా తీవ్రంగా నష్టపోతున్నారు. తాజాగా ఇలాంటి భారీ మోసం ఒకటి హైదరాబాద్‌లో వెలుగు చూసింది.గచ్చిబౌలిలో ఒక సాఫ్ట్‌వేర్ సంస్థ మోసపూరితంగా కార్యకలాపాలు సాగించి బోర్డు తిప్పేసింది. ప్యూరోపేల్ క్రియేషన్ అండ్ ఐటీ సొల్యూషన్స్ పేరుతో ఉన్న ఈ సంస్థ, తమ వద్ద శిక్షణ పొందిన వారికి ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి చాలా మందిని మోసం చేసింది. ఇంటి నుండి పనిచేసే ఉద్యోగాలు ఇస్తామని నమ్మబలుకుతూ, ఒక్కొక్కరి నుండి విడతల వారీగా రూ. 2 లక్షల కంటే ఎక్కువ వసూలు చేసింది.ఉద్యోగాలు లేకపోవడంతో గచ్చిబౌలిలోని కార్యాలయానికి వెళ్ళగా.. అక్కడ కార్యాలయం మూసివేయబడి ఉండటంతో తాము మోసపోయినట్లు బాధితులు గుర్తించారు. ఈ వ్యవహారంలో దాదాపు 200 మంది బాధితులు ఉన్నారు. తమ దగ్గర లక్షల్లో డబ్బు తీసుకున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము ఉద్యోగులు చేస్తున్నామని తమ తల్లిదండ్రులు ఎంతో ఆశతో ఉన్నారని.. ఇప్పుడు ఏ మోహం పెట్టుకొని ఇంటికి వెళ్లాలని బోరున విలపిస్తున్నారు.వారంతా కలిసి గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కొంతమందికి శిక్షణ ఇచ్చి.. ఇంటి నుండి పని చేయిస్తూ జీతాలు కూడా ఇవ్వని పరిస్థితి అక్కడ నెలకొందని బాధితులు చెబుతున్నారు. ఇలాంటి మోసపూరిత కంపెనీలతో జాగ్రత్తగా ఉండాలని.. ఉద్యోగాలు వెతుక్కునే పనిలో నిరుద్యోగులు ఇలాంటి వాటికి బలైపోతున్నారని.. మీరు ఏ కంపెనీలో జాయిన్ అవుతున్నారో ఆ కంపెనీ గురించి పూర్తిగా తెలుసుకొని ప్రొసీడ్ కావాలని పోలీసులు సూచించారు.

# రేషన్ బియ్యం అమ్ముకుంటున్నారా.. ఇది తెలిస్తే.. ఆ ఆలోచన కూడా చేయరు..

హైదరాబాద్: ప్రభుత్వం పేదల ఆకలి తీర్చడానికి రేషన్ దుకాణాల ద్వారా ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తుండగా.. కొందరు లబ్ధిదారులు, డీలర్లు కుమ్మక్కై అక్రమాలకు పాల్పడుతున్నారు. దొడ్డు బియ్యం పంపిణీలో మొదలైన ఈ అక్రమాలు.. సన్న బియ్యం పంపిణీలోనూ కొనసాగుతున్నాయి. లబ్ధిదారులు బియ్యాన్ని దళారులకు అమ్ముకుంటున్నారు. అధికారులు అక్రమాలకు పాల్పడిన లబ్ధిదారుల రేషన్ కార్డులను రద్దు చేస్తున్నారు. లబ్ధిదారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సక్రమంగా వినియోగించుకోవాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.పేద ప్రజల ఆకలి తీర్చాలనే సంకల్పంతో ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తున్న విషయం తెలిసిందే. ఎంతో ప్రతిష్టాత్మకంగా సీఎం రేవంత్ రెడ్డి దీనిని సూర్యాపేట జిల్లాలో ఉగాది పర్వదినాన ప్రారంభించారు. దీని ద్వారా ఎంతో మంది పేదలు సంతోషంగా ఉన్నారు.దొడ్డు బియ్యం బదులు సన్న బియ్యం ఇవ్వడంతో.. తమకు ఆర్థికంగా కూడా ఎంతో భరోసా కల్పిస్తున్నట్లు లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దీనిలో కొందరు మాత్రం అక్రమాలకు పాల్పడుతూ బియ్యాన్ని అమ్మేసుకుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. మొదట్లో సరఫరా చేసిన దొడ్డు బియ్యంలో అనేక అక్రమాలు చోటుచేసుకున్నాయి. ఈ అవకతవకలకు అడ్డుకట్ట వేయాలనే లక్ష్యంతో సన్న బియ్యం పంపిణీని ప్రారంభించింది. అయినప్పటికీ.. అక్రమార్కుల తీరు మాత్రం మారలేదు. వారు ఇప్పటికీ అడ్డదారులు వెతుక్కుంటూ, తమ పని కానిచ్చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.ప్రభుత్వం ప్రతి నెల రేషన్ డీలర్లకు సకాలంలో బియ్యం సరఫరా చేస్తుంది. అయితే.. బియ్యం అవసరం లేని లబ్ధిదారులు, రేషన్ డీలర్లు కుమ్మక్కై అక్రమాలకు పాల్పడుతున్నారు. బియ్యం వద్దనుకునే లబ్ధిదారులు డీలర్లతో ముందుగానే ఒక అవగాహనకు వస్తారు. లబ్ధిదారులు దుకాణానికి వెళ్ళిన వెంటనే.. డీలర్ వారికి బియ్యం కావాలా, డబ్బులు కావాలా అని అడిగి, ఏదో ఒకటి గుట్టుచప్పుడు కాకుండా సర్దుబాటు చేస్తారు. కొందరు లబ్ధిదారులు బయోమెట్రిక్ యంత్రంపై వేలిముద్ర వేసి డబ్బులు తీసుకుంటున్నారు.దొడ్డు బియ్యం తరహాలోనే సన్న బియ్యంలో కూడా అక్రమాలు కొనసాగుతున్నాయి. సన్న బియ్యం రుచిగా లేవని కొందరు, దొడ్డు బియ్యం తింటేనే కడుపు నిండుతుందని నమ్మే శ్రామికులు వాటిని దళారులకు కిలోకు రూ. 25-30 చొప్పున అమ్ముకుంటున్నారు. ఈ పరిస్థితి చాలా ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఈ అక్రమాలలో డీలర్ల తప్పు ఎంత ఉందో, లబ్ధిదారుల ప్రమేయం కూడా అంతే స్థాయిలో ఉందని చెప్పవచ్చు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, వాటిలోని లోపాలు, పర్యవసానాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తే ఇలాంటి అక్రమాలను నివారించవచ్చు.మంచిర్యాల జిల్లా, తాండూరు మండలంలోని అచ్చలాపూర్‌లో.. అధికారులు 11 మంది లబ్ధిదారుల రేషన్ కార్డులను రద్దు చేశారు. వీరు దళారులకు బియ్యం విక్రయించినట్లు గుర్తించారు. ప్రస్తుత పరిస్థితుల్లో.. రేషన్ కార్డు ఒక ముఖ్యమైన పత్రంగా పరిగణించబడుతోంది. అనేక సంక్షేమ పథకాలకు ఇది ప్రామాణికంగా ఉపయోగపడుతుంది. అలాంటిది రద్దు అయితే.. లబ్ధిదారులు అనేక పథకాలు కోల్పోవాల్సి వస్తుంది. కళ్యాణలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్ళు, పింఛన్లు, ఆదాయ ధ్రువీకరణ పత్రం..ఇతర ముఖ్యమైన పత్రాల కోసం కూడా ఇబ్బందులు పడాల్సి వస్తుంది.కాబట్టి, లబ్ధిదారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సక్రమంగా వినియోగించుకుంటేనే ప్రయోజనకరంగా ఉంటుంది. అక్రమాలకు పాల్పడే రేషన్ డీలర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహరిస్తామని నిర్మల్ జిల్లా ఇన్చార్జి డిఎస్‌ఓ కోమల్ రెడ్డి హెచ్చరించారు. సంక్షేమ పథకాలను లబ్ధిదారులు తమ కుటుంబ సంక్షేమం కోసం మాత్రమే ఉపయోగించాలని, లబ్ధిదారులు బియ్యం విక్రయిస్తే వారి రేషన్ కార్డులను రద్దు చేయడంతో పాటు చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

# ఉపాధి హామీ కూలీలకు శుభవార్త.. ఉచితంగానే..



హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని పని లేకు ఇంటి వద్ద ఉంటున్న వారి కోసం ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టింది. రోజువారీ కూలీ రూ. 307గా నిర్ణయించినప్పటికీ.. కార్మికులకు తక్కువ మొత్తం అందుతోందనే ఆరోపణలు ఉన్నాయి. తెలంగాణ ప్రభుత్వం కార్మికులకు పని ప్రదేశాల్లో సౌకర్యాలు కల్పించాలని ఆదేశించింది. కార్మికులు అనారోగ్యానికి గురైనా లేదా ప్రమాదానికి గురైనా వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించాలని అధికారులు స్పష్టం చేశారు. సమస్యల కోసం ప్రభుత్వం ఒక సహాయ కేంద్రం ఏర్పాటు చేసింది.గ్రామీణ ప్రాంతాల్లోని పని లేక ఇంటి వద్దే ఉంటున్న ప్రజలకు ఉపాధి కల్పించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని (ఉపాధి హామీ పథకం) ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద సంవత్సరానికి 100 రోజుల పని కల్పిస్తారు. దేశవ్యాప్తంగా అమలవుతున్నప్పటికీ, ఒక్కో రాష్ట్రంలో కూలీ రేట్లు వేర్వేరుగా ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం మాత్రం దేశవ్యాప్తంగా రోజువారీ కూలీగా రూ. 307 చెల్లించాలని నిర్దేశించింది.ఇటీవల కూలీ రేటును రూ. 300 నుంచి రూ. 307కు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, చాలా మంది కూలీలకు ఈ మొత్తం అందడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. కూలీ డబ్బులు రూ. 307 అని చెబుతున్నా, కనీసం రూ. 200 కూడా ఇవ్వడం లేదని తెలంగాణలో ఉపాధి హామీ కార్మికులు వాపోతున్నారు. దీనిపై అధికారులు స్పందిస్తూ, పనిని బట్టి కూలీ చెల్లిస్తామని చెబుతున్నారు.ఈ నేపథ్యంలో.. తెలంగాణ గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ ఉపాధి హామీ పథకం కార్మికులకు పని ప్రదేశాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. ముఖ్యంగా.. వేసవి ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని.. ఉదయం 10 గంటలలోపు.. సాయంత్రం 4 గంటల తర్వాత మాత్రమే పని కల్పించాలని ఆదేశించింది.కార్మికులందరూ నిర్ణీత సమయానికి పని ప్రదేశాలకు చేరుకునేలా అవగాహన కల్పించాలని.. పని ప్రదేశం 5 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరంలో ఉంటే, నోటిఫైడ్ కూలి రేటులో 10% అదనంగా చెల్లించాలని అధికారులు తెలిపారు. పని ప్రదేశంలో టెంట్ వేయాలని.. ప్రతి కార్మికుడికి 5 లీటర్ల తాగునీరు, ప్రథమ చికిత్స కిట్ అందుబాటులో ఉంచాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇవ్వాలని.. కార్మికులు అనారోగ్యానికి గురైనా లేదా ప్రమాదానికి గురైనా వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించాలని అధికారులు స్పష్టం చేశారు.ఈ ఆర్థిక సంవత్సరంలో కార్మికులు రోజుకు నిర్ణీత పరిమాణంలో పని చేస్తే.. కేంద్రం నిర్ణయించిన రూ. 307 కూలి చెల్లించాలని సూచించారు. ఉపాధి హామీ పథకం అమలులో సమస్యలను తెలియజేయడానికి ప్రభుత్వం హైదరాబాద్‌లో ఒక సహాయ కేంద్రం ఏర్పాటు చేసింది. కార్మికులు 1800 200 1001 టోల్-ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి తమ సమస్యలను తెలియజేయవచ్చు.

# ప్రాణహిత-గోదావరి లోయలో అద్భుతం.. ఎవరైనా ఆశ్చర్యపోవాల్సిందే..



హైదరాబాద్: తెలంగాణలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 23 కోట్ల సంవత్సరాల క్రితం నాటి డైనోసార్ అవశేషాలు కనుగొనబడ్డాయి. ఈ ఆవిష్కరణతో తెలంగాణ చరిత్ర మరో ప్రాచీన యుగానికి చెందినదని వెల్లడైంది. ప్రాణహిత-గోదావరి లోయలో బయటపడిన ఈ రాక్షసబల్లి అవశేషాలు ట్రయాసిక్ యుగానికి చెందిన హేరెరాసారియా జాతికి చెందినవని శాస్త్రవేత్తలు నిర్ధారించారు. మాంసాహారి అయిన ఈ డైనోసార్ దక్షిణ అమెరికా వెలుపల కనుగొనడం ఇదే మొదటిసారి. దీనికి 'మలేరిరాప్టర్ కుట్టి' అని పేరు పెట్టారు.తెలంగాణలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో శాస్త్రవేత్తలు జరిపిన పరిశోధనల్లో 23 కోట్ల సంవత్సరాల క్రితం నాటి డైనోసార్ అవశేషాలు బయటపడ్డాయి. దీనితో తెలంగాణ చరిత్ర మరో ప్రాచీన యుగానికి చెందినదని వెల్లడైంది. ప్రాణహిత-గోదావరి లోయలోని అన్నారం గ్రామంలో 1980లలో బయటపడిన ఈ రాక్షసబల్లి అవశేషాలు ట్రయాసిక్ యుగానికి చెందిన హేరెరాసారియా జాతికి చెందినవని శాస్త్రవేత్తలు నిర్ధారించారు.మాంసాహారి అయిన ఈ డైనోసార్ దక్షిణ అమెరికా వెలుపల కనుగొనడం ఇదే మొదటిసారి. ఈ డైనోసార్‌కు 'మలేరిరాప్టర్ కుట్టి' అని పేరు పెట్టారు. మలేరి ఘాట్ల వద్ద ఈ అవశేషాలు లభించడంతో ఆ ప్రాంతం పేరును, కనుగొన్న శాస్త్రవేత్త తారావత్ కుట్టి పేరును కలిపి ఈ పేరు పెట్టారు.చరిత్రకారుల ప్రకారం.. రాతి యుగానికి ముందు మంచు యుగం, ఆ తర్వాత ఉష్ణయుగం ఉన్నాయి. ట్రయాసిక్ యుగంలో వేడి వాతావరణం కూడా ఉండేదని.. అప్పటి వాతావరణ మార్పులకు అనుగుణంగా డైనోసార్లు ఎలా అభివృద్ధి చెందాయనే దానిపై పరిశోధనలు జరుగుతున్నాయి. తెలంగాణలో లభించిన ఈ డైనోసార్ అవశేషాలు ఈ పరిశోధనలకు మరింత ఊతమిస్తాయి.అయితే ఈ పరిశోదనలో వెల్లడైన డైనోసార్ దాదాపు 20 అడుగుల పొడవు ఉండేదని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. ఇది ట్రయాసిక్ యుగంలో భూమిపై తిరిగిన తొలి మాంసాహారి డైనోసార్లలో ఒకటిగా తెలుపుతున్నారు. ఈ ఆవిష్కరణ తెలంగాణ చరిత్రను మరింత లోతుగా అధ్యయనం చేయడానికి సహాయపడనుంది.భారతదేశంలో డైనోసార్ల ఆనవాళ్ళు చాలా చోట్ల బయటపడ్డాయి. ముఖ్యంగా మధ్యప్రదేశ్, గుజరాత్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కూడా వీటి అవశేషాలు ఎక్కువగా దొరికాయి. మధ్యప్రదేశ్‌లోని బాగ్ లోయలో మొదటిసారిగా డైనోసార్ గుడ్లు కనిపించాయి. గుజరాత్‌లోని బాలాసినోర్ ప్రాంతం కూడా డైనోసార్ల శిలాజాలకు ప్రసిద్ధి. తెలంగాణలో ఇంతకు ముందు కూడా డైనోసార్ అవశేషాలు బయటపడ్డాయి.

# శాంతి చర్చలకు సిద్ధమే, కానీ.. మళ్లీ అదేపాట పాడిన పాక్ ప్రధాని!



న్యూఢిల్లీ : భారత్‌తో శాంతి చర్చలపై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కీలక ప్రకటన చేశారు. తాము చర్చలకు సిద్ధమని షరీఫ్ అన్నారు అయితే, కశ్మీర్ అంశం చర్చల్లో భాగం కావాలని షరతు విధించారు. ఇటీవల సైనిక ఘర్షణల్లో పాల్గొన్న సైనికులతో ఆయన కమ్రా వైమానిక స్థావరంలో మాట్లాడారు. ఇదిలా ఉండగా, జమ్మూ కశ్మీర్ భారత్‌లో అంతర్భాగమని భారత ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆపరేషన్ సిందూర్ తర్వాత మోదీ పర్యటనకు ప్రతిగా షెహబాజ్ పర్యటనలు విమర్శలకు దారితీశాయి.పాకిస్థాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ గురువారం భారతదేశాన్ని శాంతి చర్చలకు ఆహ్వానించారు. 'శాంతికి మేము సిద్ధంగా ఉన్నాం' అని ఆయన ప్రకటించారు. పాకిస్థాన్ పంజాబ్ ప్రావిన్స్‌లోని కమ్రా వైమానిక స్థావరాన్ని సందర్శించిన సందర్భంగా షెహబాజ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇటీవల భారత్‌తో జరిగిన సైనిక ఘర్షణల్లో పాల్గొన్న అధికారులు, జవాన్లతో షెహబాజ్ షరీఫ్ మాట్లాడారు. షెహబాజ్ షరీఫ్ మాట్లాడుతూ.. 'భారతదేశంతో మేము శాంతి కోసం చర్చలకు సిద్ధంగా ఉన్నాం... కానీ, శాంతి కోసం అవసరమైన షరతుల్లో కశ్మీర్ అంశం తప్పనిసరిగా ఉండాలి' అని స్పష్టం చేశారు. అయితే, ఇప్పటికే కశ్మీర్‌పై భారత ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. జమ్మూ కశ్మీర్, లడఖ్ కేంద్ర పాలిత ప్రాంతాలు భారత్‌లోని అవిభాజ్యమైన, అంతర్భాగాలు అని పునరుద్ఘాటించింది.కమ్రా ఎయిర్‌బేస్‌ను సందర్శించిన వారిలో పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో పాటు డిప్యూటీ ప్రధాని ఇషాక్ దార్, రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్, ఆర్మీ చీఫ్ జనరల్ ఆసిం మునీర్, ఎయిర్ చీఫ్ మార్షల్ జహీర్ అహ్మద్ బాబర్ సిద్ధూ ఉన్నారు.పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ మే 7 తెల్లవారుజామున 'ఆపరేషన్ సిందూర్' ప్రారంభించింది. భారత సాయుధ దళాలు పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్ర స్థావరాలను లక్ష్యంగా చేసుకొని దాడులు నిర్వహించాయి, ఇందులో 100 మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారు. ఈ మెరుపు దాడుల్లో ఉగ్రస్థావరాలు ధ్వంసమయ్యాయి. దీంతో మే 8, 9, 10 తేదీల్లో పాక్.. భారత సైనిక స్థావరాలపై ప్రతిదాడికి యత్నించింది. కానీ, భారత సైన్యం వీటిని చిత్తుచేసి.. క్షిపణులు, డ్రోన్లను కూల్చేసింది.అనంతరం భారత్ ఘాటుగా ప్రతిదాడి చేసింది. రఫికీ, మురిద్, చక్లాలా, రహీమ్ యార్ ఖాన్, సక్కర్, చునియాన్ వంటి పాకిస్థాన్ సైనిక స్థావరాలపై భారత దళాలు దాడులు నిర్వహించాయి. నాలుగు రోజుల పాటు ఇరు దేశాల మధ్య కొనసాగిన సైనిక ఘర్షణ మే 10న కాల్పుల విరమణ ఒప్పందంతో నిలిచిపోయింది. భారత్, పాకిస్థాన్‌లు కాల్పుల విరమణ ఒప్పందం చేసుకోవడంతో సరిహద్దుల్లో దాడులు ఆగిపోయాయి.కాగా, కమ్రాన్ వైమానిక స్థావరం సందర్శనకు ముందు బుధవారం షెహబాజ్ షరీఫ్ సియాల్‌కోట్‌లోని పస్రూర్ కంటోన్మెంట్ స్థావరాన్ని కూడా సందర్శించి అక్కడి సైనికులతో మమేకమయ్యారు. ఘర్షణ అనంతరం ఆయన సందర్శించిన రెండో రక్షణ స్థావరం కమ్రా. అయితే, భారత ప్రధాని మోదీని షెహబాజ్ కాపీకొట్టారు. ఆపరేషన్ సిందూర్‌లో కీలక పాత్రపోషించిన పంజాబ్‌లోని ఆదంపూర్ వైమానిక స్థావరాన్ని మోదీ సందర్శించిన తర్వాతే.. పాక్ ప్రధాని తన వైమానిక కేంద్రాలకు వెళ్లి ఫోటోలకు ఫోజులిచ్చిన నవ్వులపాలయ్యారు.

# చైనాలో భారీ భూకంపం- పాక్, టర్కీ తర్వాత..!




న్యూఢిల్లీ : భారత ఉపఖండంలో వరుస భూకంపాలు సంభవిస్తోన్నాయి. ప్రత్యేకించి- పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ లల్లో. ఈ నెలలో ఇప్పటివరకు రెండుసార్లు పాకిస్తాన్ లో భూమి ప్రకంపించింది. ఈ నెల 5వ తేదీన ఖైబర్ ఫఖ్తున్‌ఖ్వా ప్రావిన్స్, 12వ తేదీన సెంట్రల్ పాకిస్తాన్‌లో భూకంపం సంభవించింది.ఈ భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 4.6గా రికార్డయింది. క్వెట్టా, లరా?నా మధ్య గల భక్తియార్‌బాద్- దేరాముదాద్ జమాలి ప్రాంతాన్ని భూకంప కేంద్రంగా గుర్తించారు. దీనివల్ల ప్రాణ నష్టం సంభవించలేదు. ఆస్తినష్టం నమోదైంది. పలు నివాసాలు బీటలు వారాయి. కొన్ని చోట్ల పాక్షికంగా కూలిపోయాయి.గురువారం నాడు టర్కీలోనూ భూకంపం సంభవించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేల్ పై 5.1 గా రికార్డు అయింది. ఇప్పుడు తాజాగా చైనాలో భూకంపం సంభవించింది. 25.05 నార్త్ అక్షాంశం, 99.72 ఈస్ట్ రేఖాంశం పరిధిలోకి వచ్చే యునాన్ ప్రావిన్స్ పశ్చిమ ప్రాంతంలోని బావోషాన్, కున్మింగ్, అటానమస్ ప్రీ-ఫెక్చర్ లో భూమి ప్రకంపించినట్లు నేషనల్ సెస్మాలజీ సెంటర్ వెల్లడించింది.ఉపరితలం నుంచి 10 కిలోమీటర్ల దిగువన టెక్టానిక్ ప్లేట్స్‌లల్లో చోటు చేసుకున్న కదలికల వల్ల భూమి కంపించినట్లు సెస్మాలజీ సెంటర్ తెలిపింది. దీని తీవ్రత రిక్టర్ స్కేల్ పై 4.5గా రికార్డయిందని వివరించింది. ఈ ప్రాంతం మయన్మార్ సరిహద్దులకు ఆనుకుని ఉండటం వల్ల ప్రకంపనలు ఆ దేశంలో కూడా కనిపించాయి.ఇది షాల్లో భూకంపం. సాధారణ భూకంపం కంటే దీని తీవ్రత అధికంగా ఉంటుంది. భూకంపం సంభవించిన వెంటనే స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ఇళ్లల్లో నుంచి బయటికి పరుగులు తీశారు. ప్రధాన భూకంపం తరువాత కూడా స్వల్ప స్థాయిలో ప్రకంపనలు సంభవించడం వల్ల ఇళ్లల్లోకి వెళ్లడానికి వెనుకాడారు.ఈ భూకంపం వల్ల ప్రాణనష్టం సంభవించినట్లు ఇప్పటివరకు సమాచారం అందలేదు. ఆస్తినష్టం చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. భూకంప తీవ్రత కనిపించింది. పలు చోట్ల ప్రకంపనలు నమోదయ్యాయి. బావోషాన్, కున్మింగ్, లీజియాంగ్, పనిహువాల్లో రికార్డయ్యాయి. దీనికి సంబంధించిన కొన్ని వీడియోలు సోషల్ మీడియాలో పోస్ట్ అయ్యాయి.

# ఏకమైన పాక్,టర్కీ, అమెరికా..

న్యూఢిల్లీ : పహల్గాం ఉగ్రదాడి తర్వాత ప్రపంచంలో పరిస్థితులు చాలా మారిపోయాయి. అప్పటి వరకూ వాణిజ్యంపై టారిఫ్ లు విధించుకుంటూ ఒకరిపైఒకరు నిందించుకుంటూ ఉన్న దేశాలు ఉగ్రదాడి తర్వాత మారిన పరిణామాల నేపథ్యంలో అసలు రంగను బయటపెడుతున్నాయి. మొదట్లో ఉగ్రమూకల అరాచకాన్ని ఖండించిన దేశాలు ఇప్పుడు ఆ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న దేశాలకే వత్తాసు పలుకుతున్నాయి. ఈ క్రమంలో భారత్ అలెర్ట్ అయింది. ఇప్పుడు భారత్ మాత్రమే ఉగ్రవాదంపై పోరాటం చేస్తుందన్న విషయం ప్రపంచానికి అర్థమైంది. అమెరికా లాంటి శక్తివంతమైన దేశం కూడా పాకిస్థాన్ కు సపోర్ట్ ఇస్తున్న నేపథ్యంలో భారత్ ముందున్న సవాల్ ఏంటి..? భారత్ చిరకాల ఫ్రెండ్ రష్యాతో కలిసి ఉగ్రవాదాన్ని ఎదుర్కోగలదా..?పహల్గాం ఉగ్రదాడి ప్రతీకారంలో భాగంగా భారత్ ఆపరేషన్ సింధూర్ చేపట్టిన విషయం తెలిసిందే. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోని 9 కీలక ఉగ్రస్థావరాలపై భారత్ దాడులు చేసింది. ఆ స్థావరాలను ధ్వంసం చేసింది. ఈ దాడుల్లో దాదాపు 100 మంది ఉగ్రవాదులు మృతి చెందినట్లు భారత రక్షణ శాఖ పేర్కొంది. ఆపరేషన్ సిందూర్ లో భాగంగా జైషే మహ్మద్ కీలక ఉగ్రవాది, మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్ రవూఫ్ అజహర్ హతం అయ్యాడు. రవూఫ్ అజహర్ 1999లో భారత విమానాన్ని హైజాక్ చేసిన విషయం తెలిసిందే.అయితే భారత్ చేపట్టిన ఆపరేషన్ కు ప్రతిగా పాకిస్థాన్ ఆర్మీ భారత్ పై దాడులు చేసింది. జమ్మూ కాశ్మీర్, పంజాబ్ సరిహద్దు ప్రాంతాలపై డ్రోన్లతో విరుచుకుపడింది. అయితే వీటిని భారత్ ఆర్మీ సమర్థవంతంగా తిప్పికొట్టింది. భారత్ కు రష్యా ఇచ్చిన ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థతో పాక్ డ్రోన్లను భారత్ నేలకూల్చింది. అయితే పాకిస్థాన్ కు ఈ డ్రోన్లు సరఫరా చేసింది టర్కీ. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ కు టర్కీ సాయం చేయడంపై భారత్ ఆగ్రహం వ్యక్తం చేసింది. బాయికాట్ టర్కీ నినాదం ఇప్పుడు భారత్ లో ట్రెండింగ్ లోకి వచ్చింది. టర్కీకి పలు వాణిజ్య సేవలను నిలిపివేస్తున్నట్లు భారత్ ప్రకటించింది. త్వరలోనే మరిన్ని కఠిన నిర్ణయాలు తీసుకునే యోచనలో భారత్ ఉంది.ఇప్పుడు పాకిస్థాన్, టర్కీలు ఒక్కటైన నేపథ్యంలో వాటికి తోడుగా అమెరికా రావడం ఆందోళన కలిగించే విషయం. పైకి ట్రంప్ ఉగ్రవాదంపై వ్యతిరేకత వ్యక్తం చేసినా.. భారత్ కు మాత్రం వెన్నుపోటు పొడిచినట్లు తెలుస్తోంది. భారత్- పాకిస్థాన్ దేశాల మధ్య కాల్పుల విరమణ అవగాహన తన ఎంట్రీతోనే సాధ్యం అయిందని ట్రంప్ చెప్పుకుంటున్నారు. తన దృష్టిలో ఇరు దేశాలు ఒకటేనని అన్నారు. ఇరు దేశాల అధినేతలతో తనకు సత్సంబంధాలు ఉన్నట్లు పేర్కొన్నారు.అంతేకాక భారత్ పైన తన వైఖరిని మరోసారి ప్రదర్శించారు ట్రంప్. యాపిల్ సంస్థ సీఈఓ టిమ్ కుక్ ను భారత్ లో పెట్టుబడులు పెట్టకుండా కాలు అడ్డం పెట్టారు. దీంతో ట్రంప్ వైఖరిపై భారత్ లో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అయితే తాజాగా అమెరికా.. టర్కీకి భారీ సాయం చేసింది. 225 మిలియన్ డాలర్ల విలువైన ఎఐఎం-120సి-8 అమ్రామ్ మిస్సైల్స్ ను టర్కీకి ఇచ్చేందుకు అమెరికా సిద్ధమైంది. అంతేకాక 79.1 మిలియన్ డాలర్ల 60 బ్లాక్- 2 క్షిపణులను కూడా టర్కీకి అందించనుంది అమెరికా. ఇదే క్రమంలో పాకిస్థాన్ కు అన్నివైపులా టర్కీ అండగా నిలుస్తోంది. ఇప్పటికే పాక్ కు పెద్ద ఎత్తున డ్రోన్లు సరఫరా చేసింది టర్కీ. ఆయుధాలతో పాటు ఆర్మీని కూడా పంపింది టర్కీ. ఇప్పుడు అమెరికా ఇచ్చే ఆయుధాలను కూడా సరఫరా చేసే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో మూడు దేశాలు ఒక్కటయ్యాయని చెప్పొచ్చు. ఇక పాకిస్థాన్ కు చైనా అండ ఎలాగో ఉంది.ఈ క్రమంలో భారత్ అలెర్ట్ అయింది. రక్షణశాఖ బడ్జెట్‌ను రూ.50 వేల కోట్ల పెంపునకు కేంద్రం సన్నాహాలు చేస్తోంది. ఈ ఏడాది రక్షణశాఖ కేటాయింపులు రూ.6.81 లక్షల కోట్లు కాగా.. తాజాగా పెంపునకు పార్లమెంట్ వింటర్ సమావేశాల్లో ఆమోదం లభించే అవకాశాలున్నాయి. దాంతో డిఫెన్స్‌కు కేటాయించిన నిధులు రూ.7 లక్షల కోట్ల మార్కును దాటనున్నట్లు సమాచారం.ఇక భారత్ చిరకాల మిత్రుడు రష్యాతో మరోసారి బిగ్ డీల్ చేసుకోనున్నట్లు సమాచారం. పాక్ దాడుల్ని తిప్పికొట్టిన ఎస్-400 కంటే శక్తిమంతమైన ఎస్-500 గగనతల రక్షణ వ్యవస్థను రష్యా నుంచి భారత్ కొనుగోలు చేయాలని భావిస్తోంది. ఈ మేరకు ఎస్-400 కు మించిన సామర్థ్యం గల ఎస్-500 క్షిపణిని రష్యా.. భారత్ కు ఆఫర్ చేసినట్టు తెలుస్తోంది. దేశీయంగా వీటిని తయారు చేద్దామని ఇరు దేశాలు అభిప్రాయానికి వచ్చినట్లు సమాచా రం.ఎస్-400 కంటే ఎక్కువ సామర్థ్యంతో ఎస్-500ను రూపొందిం చింది రష్యా. ఫైటర్ జెట్స్, క్రూయిజ్ మిసైల్స్, హైపర్ సోనిక్ మిసైల్స్, శత్రుదేశ నిఘా శాటిలైట్స్ ను కూడా ఎస్-500 వ్యవస్థ చిత్తు చేయగలదు. భూ ఉపరితలం నుంచి 200 కిలోమీటర్ల పైన ఉన్న టార్గెట్స్ ను నాశనం చేయగలిగే సామర్థ్యం ఉంది. మొత్తం 600 కిలోమీటర్ల పరిధి లోని శత్రుదేశ మిసైల్స్ ను కూడా ఎస్-500 వ్యవస్థ కూల్చేయగలదు.

# వర్ష బీభత్సం, మరో రెండు రోజులు - ఏపీలో ఈ జిల్లాలకు కీలక హెచ్చరిక..!



అమరావతి : తెలుగు రాష్ట్రాల్లో విభిన్న వాతావరణ పరిస్థితులు నెలకున్నాయి. గురువారం అర్ధరాత్రి ఏపీలోని పలు జిల్లాలో భారీ ఈదురు గాలులతో పాటుగా వర్షం కుండపోతగా కురిసింది. ఇప్పటికీ అనేక ప్రాంతాల్లో వర్షం కొనసాగుతోంది. ఏపీతో పాటుగా తెలంగాణలోని పలు ప్రాంతాలను రానున్న రెండు రోజుల పాటు భారీ వర్షం కురుస్తుందని వాతావరణ శాఖ అప్రమత్తం చేసింది. ఇక, ఈ నెల 27న కేరళను రుతుపవనాలు తాకనుండగా.. జూన్ 5 నాటికి ఏపీలో ప్రవేశిస్తాయని అంచనాగా వెల్లడించారు.

అర్ధరాత్రి బీభత్సం : ఏపీలోని పలు జిల్లాలో ఈదురు గాలులు - వర్షం భీభత్సానికి కారణమయ్యాయి. కోస్తా ప్రాంతంలోని పలు జిల్లాల్లో ప్రభావం కనిపించింది. అర్ధరాత్రి వచ్చిన ఈదురు గాలులతో పలు ప్రాంతాల్లో చెట్టు కూలిపోయాయి. విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. పెద్ద హోర్డింగ్స్ నేల మట్టం అయ్యాయి. కాగా, అండమాన్ నికోబర్ దీవుల్లో నైరుతి రుతు పవనాలు చురుకుగా కదులుతున్నాయి. వచ్చే నెల మొదటి వారం నాటికి నైరుతి రుతుపవనాలు రాష్ట్రాన్ని తాకనున్నాయి. జూన్ 5 నాటికి రాయలసీమ, దక్షిణ కోస్తాలోకి రుతుపవనాలు ప్రవేశించే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. జూన్ 10 నాటికి ఉత్తరాంధ్ర సహా రాష్ట్రమంతటా విస్తరిస్తాయని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.

అనూహ్య మార్పులు : గురువారం తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణ పరిస్థితులు నమోదయ్యాయి. ఉదయం నుంచి 40 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోద య్యాయి. కాసేపు మబ్బులు, కాసేపు వడగాలులు, కాసేపు ఆక స్మికంగా పిడుగులతో కూడిన వర్షాలు, ఈదురుగాలుతో వాతావరణం దోబూచులాడింది. రాష్ట్రంలో ఒకట్రెండు చోట్ల ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురిశాయి. మరికొన్ని చోట్ల మోస్తరు వాన లు కురిశాయి. అండమాన్‌లో ఏర్పడిన ఉపరితల ఆవర్తనంతోపాటు, ఆంధ్రప్రదేశ్‌లో వాయువ్య, నైరుతి దిశగా వీస్తున్న గాలుల వల్ల ఈ భిన్న వాతావరణం ఏర్పడినట్లు నిపుణులు చెబుతున్నారు. వాతావరణంలోని అనూహ్య మార్పుల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు సూచిస్తున్నారు.

రెండు రోజులు అలర్ట్ : ఇక, ఈ రోజు నుంచి రెండు రోజుల పాటు అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, అనకా పల్లి, కాకినాడ, చిత్తూరు జిల్లాల్లో పలుచోట్ల 50 నుంచి 60 కి.మీ వేగంతో ఈదురు గాలులు, పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీవర్షాలు పడేందుకు అవకాశం ఉంది. శ్రీకాకుళం, విజయ నగరం, గుంటూరు, నంద్యాల, కర్నూలు, అనంతపురం, వైఎస్సార్, శ్రీసత్యసాయి జిల్లాల్లో పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు, మిగతా జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. ఇక శనివారం అల్లూరి సీతారామ రాజు, ఎన్టీఆర్, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల, కర్నూలు, అనంతపురం, వైఎస్సార్, శ్రీసత్యసాయి జిల్లాల్లో పలుచోట్ల మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంది. మిగతా జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ పేర్కొంది.

# మాకు పోయేదేం లేదు.. యాపిల్ కే నష్టం.. ట్రంప్ కు షాకింగ్ కౌంటర్ ఇచ్చిన భారత్

న్యూఢిల్లీ : భారత ఆర్థిక, వాణిజ్య వ్యవస్థను దెబ్బతీసేలా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యవహరించడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రపంచ వేదికల్లో భారత్ ను తక్కువ చేసి ట్రంప్ మాట్లాడటంపై యావత్ భారతావని ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ఇప్పటికే భారత్- పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ తన జోక్యంతోనే జరిగిందని ట్రంప్.. ఎక్కడపడితే చెప్పుకుంటూ తిరుగుతున్నారు. అంతేకాక తన దృష్టిలో భారత్- పాకిస్థాన్ రెండూ ఒకటేనని.. ఇరు దేశాల అధినేతలతో తనకు సత్సంబంధాలు ఉన్నాయని చెబుతున్నారు.తాజాగా భారత్ ను ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. భారత ఆర్థిక, వాణిజ్య వ్యవస్థను దెబ్బతీసేలా ట్రంప్ వ్యాఖ్యలు ఉన్నాయి. ఖతర్ లో నిర్వహించిన ఓ వాణిజ్య కార్యక్రమంలో పాల్గొన్న ట్రంప్.. కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ లో యాపిల్ సంస్థ పెట్టుబడులు పెట్టడం, యాపిల్ ఫోన్లను తయారు చేయడం తనకు ఇష్టం లేదని ట్రంప్ అన్నారు. ఈ వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదంగా మారాయి.ఖతర్ లోని మీటింగ్ లో ట్రంప్ ప్రసంగిస్తూ.. “భారత్‌లో ఐఫోన్లను తయారు చేయవద్దు. యాపిల్ ఐఫోన్లను భారత్‌లో తయారు చేయడం నాకు ఇష్టం లేదని యాపిల్ సంస్థ సీఈఓ టిమ్ కుక్ కు చెప్పాను. భారత్ లో టారిఫ్ లు అధికం. దానివల్ల యాపిల్ కంపెనీకి లాభం తక్కువ. టిమ్ కుక్ దీన్ని ఆలోచించాలి. అమెరికాలో పెట్టుబడులు పెట్టండి. యాపిల్ సంస్థకు అమెరికా అన్ని విధాల అండగా ఉంటుంది” అని ట్రంప్ పేర్కొన్నారు. ఆయన వెంట యాపిల్ సంస్థ సీఈఓ టిమ్ కుక్ కూడా ఉన్నారు.ఇదే విషయంపై భారత్ అధికార ప్రతినిధులు మాట్లాడారు. మేక్ ఇన్ ఇండియా కార్యక్రమం ద్వారా సెల్ ఫోన్ తయారీలో భారత్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ గా మారిందని తెలిపారు. ట్రంప్ వ్యాఖ్యలను ఖండించారు. మొబైల్ తయారీలో భారత్ అగ్రశ్రేణిలో ఉందని.. ప్రపంచంతో పోటీ పడుతోందని అన్నారు. యాపిల్ కు నష్టం అని భారత్ కు ఎలాంటి నష్టం లేదని అధికారులు అభిప్రాయపడ్డారు. ఇండియాలో మ్యానుఫ్యాక్చరింగ్ చేపట్టిన ఏ కంపెనీకైనా తెలుసు.. తమ విధానాలు ఏంటో. అందుకే మరిన్ని కంపెనీలు భారత్ ను ఎంచుకుంటున్నాయని స్పష్టం చేశారు.యాపిల్ లాంటి దిగ్గజ సంస్థలు అంతర్జాతీయ రాజకీయ ప్రలోభాలకు లోను కాకుండా వ్యవహరించాలని భారత అధికార ప్రతినిధులు తెలిపారు. కంపెనీలకు మరో కంపెనీతో పోటీ ఉండాలి తప్ప మరోటి కాదని స్పష్టం చేశారు. ఇక మొబైల్ తయారీలో భారత్ దూసుకెళ్తోంది. దాదాపు 40 మిలియన్ ఐఫోన్లు భారత్ లో తయారు అవుతున్నాయి. అంటే మొత్తం ఐఫోన్ ప్రపంచ మార్కెట్ లో 15 శాతం ఇక్కడే తయారవుతున్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 22 బిలియన్ అమెరికన్ డాలర్ల విలువైన యాపిల్ ఫోన్లు భారత్ లో తయారు చేసింది. భారత్ లో చేసిన ఈ ఐఫోన్ లు అత్యధికం అమెరికాకు ఎగుమతి అవుతున్నాయి.ఒక్క మార్చి నెలలోనే 30 లక్షలకు పైగా ఐఫోన్లు భారత్ నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యాయి. తెలంగాణలోని ఫోక్స్ కాన్ అనే ఎయిర్ పాడ్స్ సంస్థ కూడా ఎగుమతులను స్టార్ట్ చేసింది. యాపిల్ కంపెనీల ద్వారా భారత్ లో 2 లక్షల మంది ఉద్యోగ అవకాశాలు ఏర్పడ్డాయి. మేక్ ఇన్ ఇండియా కార్యక్రమం ద్వారా ఇండియాను హైటెక్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ గా మార్చామని ఓ అధికారి పేర్కొన్నారు.ఇక భారత్- అమెరికా మధ్య ప్రస్తుతం వాణిజ్యం బలంగా ఉంది. ఇరు దేశాల మధ్య 129 బిలియన్ యూఎస్ డాలర్ల విలువైన వ్యాపారం కొనసాగుతోంది.



# కోటంరెడ్డి మార్క్ దూకుడు - కొత్త రికార్డు, చంద్రబాబు ప్రశంసలు..!



అమరావతి : కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యేగా ఉన్న కోటంరెడ్డి కొత్త రికార్డు నెలకొల్పారు. ఏ పార్టీలో ఉన్నా ప్రజల మధ్యనే ఉండే కోటంరెడ్డి కూటమి ప్రభుత్వంలో 175 నియోజకవర్గాలు సాధించలేని అరుదైన ఘనత సాధించారు. దాదాపు 41 కోట్ల 13 లక్షల రూపాయల వ్యయంతో మొత్తం 339 అభివృద్ధి పనులను రికార్డు సమయంలో పూర్తి చేసి అన్ని పనులనూ ఒకే రోజు ప్రారంభించారు. దీంతో, కోటంరెడ్డిని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసిస్తూ లేఖ రాసారు. నియోజకవర్గ ప్రజల్లోనూ కోటంరెడ్డి పనుల విషయంలో దూకుడుగా ఉంటూ పూర్తి చేయటాన్ని అభినందిస్తున్నారు.కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వరుసగా మూడో సారి నెల్లూరు రూరల్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. గతంలో వైసీపీలో పని చేసిన ఆయన.. 2024లో టీడీపీ నుంచి విజయం సాధించారు. కాగా,నియోజకవర్గంలో ముందస్తుగా టార్గెట్ ఫిక్స్ చేసి మరీ అనుకున్నది సాధించారు. తన నియోజకవర్గంలో శంకుస్థాపనలు చేసిన అభివృద్ధి పనులు పూర్తి అయ్యాయి. దీంతో ఏపీ మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ చేతుల మీదుగా ఒకే సమయంలో 339 అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం చేసారు. కేవలం 60 రోజుల్లో రూ.41 కోట్లతో ఈ 339 రకాల అభివృద్ధి పనులు పూర్తి అయ్యాయి. దీంతో, ఈ అరుదైన ఘనత సాధించిన కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని అభినందిస్తూ సీఎం చంద్రబాబు లేఖ పంపారు. దీనికికోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు.కాంగ్రెస్‌తో రాజకీయ జీవితం ప్రారంభించిన కోటంరెడ్డి ఏ పార్టీలో ఉన్నా ప్రజలతో మమేకం అయ్యేవారు. పనులు చేయించటంలో ఆయన శైలే వేరు. వైసీపీలో ఉన్న సమయంలోనూ ప్రజా సమస్యల పైన స్పందించకపోవటంతో అధికారులను నిలదీసారు. ప్రభుత్వంలోని పెద్దలతోనూ విభేదించారు. ప్రజా సమస్యల విషయంలో దూకుడుగానే వ్యవహరించే వారు. తన నియోజకవర్గంలో ఒకే రోజులో రికార్డు స్థాయిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు. అంతటితో వదల కుండా వాటిని నిరంతర పర్యవేక్షణ కోసం స్కూటీ మీద తిరుగుతూ సూచనలు చేసేవారు. తాజాగా, ఆపరేషన్ సిందూర్ పేరుతో ఎంఎస్ఎంఈ పార్కుకు శంకుస్థాపన చేశారు. మూడో సారి ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత నియోజకవర్గంలో ఏడాది కాలంలోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ప్రారంభోత్సవాలకే పరిమితం కాకుండా పూర్తి చేస్తున్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు రాసిన లేఖలో కోటంరెడ్డిని అభినందించారు. రూ.41 కోట్లతో నియోజక వర్గంలో 339 పనులు చేపట్టి కేవలం 60 రోజుల్లో పూర్తిచేయడం, వాటిని ప్రారంభించుకోవడం శుభపరిణామంగా పేర్కొన్నారు. ప్రజలకు మాట ఇచ్చినట్లుగా శంకుస్థాపన చేసి, నిర్ణీత సమయాని కి వాటిని పూర్తి చేసి ప్రారంభించడం గొప్ప విషయమన్నారు. కోటంరెడ్డి పట్టుదల, చిత్తశుద్ధి అందరికీ ఆదర్శనీయమని ప్రశంసించారు. అదే విధంగా వివిధ శాఖలకు సంబంధించి నెల్లూరు రూరల్ నియోజవకర్గంలో జరుగుతున్న రూ.232 కోట్ల విలువైన పనులు కూడా త్వరతగతిన పూర్తి చేసి ప్రజలకు అందిస్తారని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కార్యక్రమాలు చేపడుతున్న కోటంరెడ్డికి అభినందనలు తెలిపారు. తనకు లేఖ ద్వారా అభినందనలు తెలిపిన చంద్రబాబుకు కోటంరెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

# Tackling climate change with green mobility

Climate change is no longer knocking on our doors — it's inside our homes. From Delhi's smogchoked air to Mumbai's unpredictable monsoons and the scorching heatwaves sweeping across the country, the evidence is all around us. The only question that remains is: how quickly can we respond? One of the most immediate and impactful ways to address this crisis lies in how we travel.Transport contributes nearly 23 per cent of global carbon emissions (Source: IEA). In India, road transport alone accounts for over 12 per cent of energy-related CO2 emissions (Source: RMI), a number that is growing rapidly with increasing urbanisation and rising vehicle ownership. India's mobility story needs a decisive shift toward sustainability.Electric vehicles (EVs), efficient public transport, walking, cycling, and shared mobility cannot remain niche solutions — they must become the new normal.This isn't just a




strategy to lower emissions; it's a vision for cleaner air, healthier communities, and more liveable cities. Currently, our roads are dominated by petrol and diesel — powered vehicles. The consequences are all too familiar: deteriorating air quality, rising carbon levels, and escalating public health risks. A report by the Energy and Resources Institute (TERI) warns that if we do not act, transport emissions in India could increase sixfold in the coming decades. These issues are more than abstract concerns — they pose tangible risks to the daily lives and well-being of millions."There is cause for optimism. India's electric vehicle transition is gathering momentum. The Government has set clear and ambitious goals: by 2030, 30 per cent of new cars and 80 per cent of two and three-wheelers sold should be electric. Encouragingly, in Q1 of 2025, EV sales grew by more than 50 per cent compared to the previous year — an unmistakable sign that public acceptance of clean mobility is gaining ground. However, the real gamechanger lies not just in private electric vehicles, but in electrifying public transport — especially buses. These are the lifelines of our cities, connecting millions every day across socio-economic lines. An electric bus does far more than reduce tailpipe emissions.It eases noise pollution, lowers urban congestion, and replaces dozens of individual vehicles on the road. Brands like NueGo, GreenCell Mobility's electric intercity bus service, are already demonstrating how clean, comfortable, and safe electric transport can become a mainstream reality in India. Addressing climate change is not the sole responsibility of Governments or large corporations — it requires collective effort. Industry must lead with innovation, policymakers must create the right incentives, and citizens must embrace sustainable choices. Together, we must rethink how we move. Sustainable mobility is about more than clean fuel. It's about building a fairer, healthier, and more liveable India — for ourselves and for future generations. The path is clear. The technology exists. The time to act is now.

# A new benchmark in pilgrim governance

The Haj Suvidha App 2.0, embodies India's commitment to delivering dignified, efficient, and citizen-first services. This enhanced digital platform ensures that over 1.75 lakh Indian pilgrims undertake their sacred journey with greater safety and with comprehensive supportIn recent years, the Government of India has placed extraordinary emphasis on inclusive governance. Governance, that reaches every citizen, regardless of geography, background or belief. This is also clearly visible in its handling of the annual Haj pilgrimage.Far from a routine administrative exercise, it is a massive humanitarian, diplomatic, and logistical operation that spans nations and cultures. Guided by the ethos of Sabka Saath Sabka Vikas the Government has turned Haj management into a model of 21st-century service delivery.Every year, approximately 1.75 lakh pilgrims from India embark on the sacred Haj pilgrimage. Managing such a vast and sensitive operation, that spans four months, through the Haj Committee of India, in close coordination with the Kingdom of Saudi Arabia (KSA) is a feat of national coordination, diplomacy and service.The Government of India, through the Ministry of Minority Affairs, is ensuring that this spiritual journey is not only seamless but also dignified, inclusive, and technologically empowered. In its unflinching commitment to serving all communities without bias, the Government is transforming the Haj experience into one of the most advanced public service operations ever undertaken abroad.The Haj Suvidha App was launched by the Government of India in 2024, to simplify and enhance the pilgrim experience, by offering real-time access to information such as accommodation, transport and flight details including details of State Haj Inspectors attached to each pilgrim as well as nearest healthcare and transportation facilities. The App also enables grievance submission and tracking, baggage tracking, emergency SOS features, spiritual content, and real-time notifications.The App was installed last year by more than 67,000 pilgrims, indicating a high rate of acceptance. Over 8000 grievances and more than 2000 SOSs were raised and responded to by the administrative setup established for the Hajis by the Indian Government in the KSA. The SOS and lost pilgrim features were most lauded for tracking and reaching out to lost pilgrims and providing emergency medical assistance to pilgrims in need.The App's feedback — driven architecture allows continuous enhancements throughout the pilgrimage. Insights derived from the App during Haj-2024 served as key inputs for formulating the Haj Policy and Guidelines for 2025.These data — backed decisions exemplify the Government of India's model of responsive governance for its citizens. Building upon this success in 2024, the Government has now launched Haj Suvidha App 2.0 covering the entire gamut of Haj and creating a truly end-to-end digital solution for the pilgrims.Haj 2.0 embraces the entire Haj lifecycle from digital submission of pilgrim application, selection (Qurrah), publication of waitlists, payment integration, issuance of Adahi coupons, and cancellation and refund processes. The updated App offers smooth integration with banking networks, enabling pilgrims to make payments via UPI, debit/credit cards, and Internet banking. Real-time flight schedules and electronic boarding passes are also provided to facilitate easier travel. The App has been augmented with a pedometer feature, aimed at inculcating in the pilgrims, a habit of walking so that they build the stamina required for the arduous journey ahead.Real-time weather updates for aiding pilgrims have also been added, to help pilgrims withstand



extreme climatic conditions as well as keep them healthy and hydrated. The Indian Haj Medical Contingent is rated as the best and provides world-class medical services to pilgrims through a network of field hospitals and dispensaries established during Haj at Makkah and Madinah. A network of ambulances provides emergency medical support. The e-health card and e-hospital module of the Ministry of Health has been integrated with the App this year, leading to seamless admissions and treatment for the pilgrims. This shall also enhance the quality of data available to the doctors for treatment and provide optimum medical service to the pilgrims for Haj 2025. The much — appreciated luggage tracking system of the App has been further upgraded with RFID — based tagging which shall streamline the process of tracking missing luggage and ensure the highest level of service delivery.Navigation of Haj rituals has been transformed by digital mapping of the Mashaer region, including Mina, Arafat, and Muzdalifa. Campsites are identified and tracked on the map to guide pilgrims to their destination and minimize their risk of getting lost in the extreme heat of the desert. Features such as Namaz alarms, Qibla compass, and location — based mapping of hospitals, bus stops, service centres, and Indian mission offices significantly enrich the overall experience and convenience of the pilgrims.A chatbot driven by AI has been included as a digital personal assistant to answer regular questions in a conversational tone, providing instant assistance and advice. This holistic set of features is indicative of the Government's intention to not only leverage technology as a means of service delivery but also as a tool that empowers dignity, convenience, and enablement for everyone, including those on a spiritual path.The Haj Suvidha App 2.0 is a path breaker in India's digital public infrastructure and stands as a testament to the vision of the Government of India to ensure that governance extends to every citizen in a meaningful way. Harnessing the power of technology, India is setting new international standards for pilgrim management, providing a seamless, secure, and spiritually enhancing experience for its citizens.In conclusion, the Government of India's approach to Haj management exemplifies a transformative vision of inclusive and citizen-centric governance. Through strategic planning, technological innovation, and a deep sense of responsibility, the annual Haj pilgrimage has evolved into a benchmark of modern service delivery. The Haj Suvidha App 2.0 is not just a technological tool — it is a reflection of the government's unwavering commitment to accessibility, dignity, and care for every pilgrim. From real-time assistance and medical integration to digital mapping and AI support, every feature is tailored to ensure safety, comfort, and spiritual focus.The seamless coordination between ministries, the Kingdom of Saudi Arabia, and on — ground personnel underscores IndiaFs growing capacity for responsive, empathetic governance.As we move into Haj 2025, this model stands as a testament to what is possible when governance places people at the heart of its mission — ensuring no citizen is left behind, even on the most sacred of journeys.

# Ban on p*rn: USA to follow India's path?

This already known that India has become one of the first countries to impose a ban on p*rn. The country has recently imposed a ban on such adult content in view of the prevailing social situation, which has to be detrimental against the female population.On that note, something pretty substantial appears to be happening with regard to the United States as well, and the latest development was suggesting that there could be adequate action against such adult content in the U.S. as well.A new U.S. bill, the Interstate Obscenity Definition Act (IODA), introduced by Senator Mike Lee and backed by Representative Mary Miller, aims to impose a federal ban on online p*rnography.The bill proposes a stricter definition of "obscenity," targeting explicit content that appeals to prurient interests, depicts s*xual acts, and lacks serious literary, artistic, or scientific value.Its goal is to criminalize the transmission of such content across state lines, giving law enforcement broader power to act. Supporters argue that current laws are outdated and ineffective in protecting minors from extreme online content, while critics see it as a threat to free expression.It has to be the scene if this would actually come to effect very soon or whether it would be just a thought to be discussed by the concerned authorities.




# Cyber Attacks On India: What's Happening?




This already known that India has announced a strategic strike against Pakistan over the recent Pahalgam attack which claimed the lives of 26 innocent Indian civilians. This is one of the major strategic operations done by the Indian army on the Pakistani landscape.As expected, this has triggered a series of unprecedented attacks on the Indian cyberspace. The same can be unde rstood by the fact that multiple countries including Pakistani, Palestine, Bangladesh and Iraq have launched a cyber espionage against India.According to the latest reports as many as 36 teams from the mentioned countries have indulged in cyber attack operation against several leading websites in India.The sole purpose of this operation is to destabilise the cyber environment of the country through such unsolicited attacks and somehow gain some sort of an advantage over India.However, the majority of these cyber threats have been mitigated by the Indian authorities. These attacks are not likely to breach into the sensitive infrastructure of the leading websites so there's no immediate threat on that front.But nevertheless, the intentions something that must be countered adequately by the India government and also the cyber security community.

# Radiation leak in Pakistan? What's the real report?



It is already known that there have been several reports about the kind of possible radiation leakage that has been happening in Pakistan in recent days. This is mainly due to the strategic and target attack then by the Indian military operation earlier this month.Well, there have been numerous theories on the topic for the last few days, the latest communication made by the official authorities are presenting a completely different case altogether.The International Atomic Energy Agency (IAEA) said there was no radiation leak from any nuclear site in Pakistan. This was in response to rumors that Indian missiles hit a nuclear area in Pakistan's Kirana Hills during a military operation called Operation Sindoor.IAEA spokesperson Fredrik Dahl confirmed that no radiation was released. Indian Air Force officer Air Marshal A.K. Bharti also said that India did not target any nuclear sites and only carried out a regular military operation.India's Ministry of External Affairs also denied the radiation leak story. They said Pakistan did not call any emergency nuclear meeting, as some people had claimed.Stories about U.S. planes or an Egyptian aircraft bringing chemicals to handle radiation in Pakistan were also false. Retired Indian General Mohan Bhandari said these rumors are not true. He reminded everyone that both India and Pakistan agreed in 1988 not to attack each other's nuclear sites.

# Trump Tries To Scare Apple Away From India, But No Use!



The President of United States, Donald Trump tried his best to persuade Apple invest investment away from India. He warned the CEO of the company, Tim Cook to stay away from investment and manufacturing opportunities in the country.I told Tim Cook we're not interested in you building (Apple) in India, they can take care of themselves, you up your production here (US)," claimed Trump. He added that India was one of the highest tariff-impoing countries & has now made an offer to reduce tariffs significantly. However, this persuasion of Trump to move away from India did not pay much dividends for him as things are starting to look better for the bilateral relationships. Reportedly Apple has confirmed that they are wishing to continue with their employment opportunities and manufacturing units in India without any sort of apprehension. They have reportedly ensured India that they are continuing with their manufacturing plans here.This can be considered as a rude shock to Donald Trump who tried to persuade Apple away from India and things are not starting to look very positive between him and his country's global brand of Apple.Nevertheless, it is very important that Apple has reassured about its manufacturing and investment plans in India.

# Trump Mark Shock: Beware NRIs, No Chances Here



The President of United States, Donald Trump has started to take a very proactive stand against the international population that has been staying in the United States. He is now contemplating something significant on that front.Reported ly Trump is contemplating the idea of imposing an international tax on transactions that are happening from the United States to global countries across the world.This could come as a significant blow to the Indian population who have been sending a part of their revenues to India.House Republicans have introduced a bill on May 12, 2025, that includes this tax on international money transfers by non-US citizens. It's meant to fund tax breaks and border security, and Trump's apparently all in, calling it "GREAT." For NRIs, this could sting: India gets about $83 billion in remittances yearly, a big chunk from the US, so a 5% cut means ?5,000 on every ?1 lakh sent home goes to the IRS.This is going to be a pretty significant imposition, if at all, Trump to go ahead with the same, and we have to see how he would operate with the situation.Considering the fact that the major majority of the Indian population residing in the United States, have the habit of sending a portion of their revenues back to their near and dear ones in India, this is going to be a tricky situation.

# Telugu Man Scams DoorDash, 20 Yrs Jail?




The Telugu population along with the rest of Indian population in the United States is often in the bad news for their problematic actions, every moment and again. Something on these lines has happened with a Telugu man who is now facing serious charges for scamming DoorDash for shocking amount of money.Sayee Chaitanya Reddy Devagiri, a 30-year-old from Newport Beach, California, pleaded guilty to conspiracy to commit wire fraud, admitting to defrauding DoorDash of over $2.5 million between 2020 and 2021. He exploited customer accounts to place high-value orders and used employee credentials to reroute these to driver accounts he controlled.These fake deliveries were marked as completed, triggering payments for services never rendered. The process, taking under five minutes per order, was repeated hundreds of times. Two co-defendants have also pleaded guilty.Now that the details of the scam are clearly established, Devagiri faces up to 20 years in prison and a $250,000 fine, with sentencing set for September 16.This is a pretty significant scam with regard to the financial operations in the United States, and this man could not be facing a significant amount of time in jail for these actions.










# ముంబై మాస్టర్ ప్లాన్.. జట్టులోకి విధ్వంసక వీరుడు?



ఐపీఎల్ 2025లో ముంబై ఇండియన్స్ గొప్ప ఆరంభాన్ని పొందలేదు. కానీ తర్వాత హార్దిక్ పాండ్యా నేతృత్వంలోని ముంబై జట్టు అద్భుతమైన పునరాగమనం చేసి పాయింట్ల పట్టికలో టాప్-2లో నిలిచాడు. ఆ సమయంలోనే భారత్-పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో బీసీసీఐ ఐపీఎల్ 2025ను వాయిదా వేసింది. కానీ ఇప్పుడు ఐపీఎల్ టోర్నమెంట్ మే 17 నుంచి మళ్లీ ప్రారంభం కానుంది. ఐపీఎల్ 2025 సీజన్ మళ్లీ ప్రారంభమవుతున్న తరుణంలో ముంబై జట్టులో కీలక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఇంగ్లాండ్ కీలక ఆటగాడు విల్ జాక్స్ ఐపీఎల్‌కు దూరం కానున్నట్లు తెలుస్తోంది. వెస్టిండీస్ సిరీస్ కోసం విల్ జాక్స్ ఇంగ్లాండ్ జాతీయ జట్టుకు ఎంపిక కావడంతో మిగిలిన మ్యాచ్‌లకు అతను అందుబాటులో ఉండడని తెలుస్తోంది. ఈ క్రమంలో తక్షణ చర్యగా మరో ఇంగ్లాండ్ ఆటగాడు జానీ బెయిర్‌స్టోను జట్టులోకి తీసుకోవాలని ముంబై ఇండియన్స్ భావిస్తోంది. ఈ సారి మెగా వేలంలో జానీ బెయిర్‌స్టో అమ్ముడుపోలేదు. ఈ ఆటగాడిపై ఏ జట్టు కూడా నమ్మకం చూపలేదు. ఇప్పుడు ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు జానీ బెయిర్‌స్టోకు ఎన్వోసీ ఇస్తే ఈ ఆటగాడు ముంబై ఇండియన్స్‌లో చేరవచ్చు. ఈసీబీ నో ఆబ్జెక్షన్ సర్టిఫికేట్ ఇస్తే నాకౌట్ దశలో బెయిర్ స్టో జట్టులో చేరే అవకాశం ఉంది. మరోవైపు ముంబై ఇండియన్స్ ఓపెనర్ ర్యాన్ రికెల్టన్ కూడా ప్లేఆఫ్స్‌కు దూరమవుతాడని ప్రచారం జరుగుతోంది. దక్షిణాఫ్రికా జట్టు డబ్ల్యూటీసీ ఫైనల్స్ ఆడే క్రమంలో రికెల్టన్ ఐపీఎల్ ప్లేఆఫ్స్‌కు దూరమయ్యే అవకాశం ఉంది. ఈ పరిస్థితిలో ముంబై జట్టు మరో ప్రత్యామ్నాయాన్ని ఆలోచిస్తోంది. ఈ క్రమంలో శ్రీలంక బ్యాటర్ చరిత్ అసలంకాతో సంప్రదింపులు జరిపినట్లు తెలిసిందే. అసలంక పేరును ప్రస్తుతం పరిశీలిస్తున్నారు. జానీ బెయిర్‌స్టో గతంలో ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో పంజాబ్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున ఆడాడు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో అమ్ముడుపోలేదు. దీంతో ప్లేఆఫ్స్‌లో ఓపెనర్‌గా రోహిత్ శర్మకు జోడీగా బెయిర్‌స్టో మంచి ఆప్షన్ అవుతాడని ముంబై ఇండియన్స్ యాజమాన్యం ఆలోచిస్తోంది. అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఐపీఎల్ 2025లో ముంబై ఇండియన్స్ ఇప్పటివరకు 12 మ్యాచ్‌లు ఆడగా.. అందులో ఆ జట్టు 7 గెలిచి 5 మ్యాచ్‌ల్లో పరాజయం పాలైంది. ప్రస్తుతం ముంబై ఇండియన్స్ 14 పాయింట్లతో పాయింట్ల పట్టికలో నాల్గవ స్థానంలో ఉంది. ముంబై జట్టుకు ప్రస్తుతం 2 మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. అందులో ఒక మ్యాచ్ ఢిల్లీ క్యాపిటల్ జట్టుతో, మరొకటి పంజాబ్ కింగ్స్‌తో జరగనుంది. ఈ రెండు మ్యాచ్‌ల్లో విజయం సాధించడం ద్వారా ముంబై ఇండియన్స్ ప్లేఆఫ్స్ కు అర్హత సాధించాలని కోరుకుంటోంది.

# ఐపీఎల్‌ను వెంటనే రద్దు చేయాలి: ఆసీస్ మాజీ క్రికెటర్

ఐపీఎల్ 2025 సిరీస్‌ను విమర్శిస్తూ.. దానిని రద్దు చేయాలని ఆస్ట్రేలియా మాజీ ఫాస్ట్ బౌలర్ మిచెల్ జాన్సన్ పేర్కొన్నారు. పాకిస్థాన్ సూపర్ లీగ్‌ను కూడా నిలిపివేయాలని ఆయన అన్నారు. భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య యుద్ధం తర్వాత ఐపీఎల్ సీజన్ తిరిగి ప్రారంభం కానున్న తరుణంలో విదేశీ ఆటగాళ్లను సిరీస్‌లో ఆడమని బలవంతం చేస్తున్నారని, వారిపై ఒత్తిడి తెస్తున్నారని ఆయన విమర్శించారు. భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్తతల కారణంగా ఐపీఎల్ 2025 సీజన్ మే 8న రద్దు చేయబడింది. దానికి కొన్ని రోజుల ముందు పాకిస్థాన్ సూపర్ లీగ్ కూడా నిలిపివేయబడింది. ఆ తర్వాత రెండు సిరీస్‌లు మే 17 నుంచి తిరిగి ప్రారంభం కానున్నాయి. ఐపీఎల్ ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన క్రికెట్ సిరీస్ కాబట్టి యుద్ధ ఉద్రిక్తతల కారణంగా తమ దేశాలకు వెళ్లిన విదేశీ ఆటగాళ్లందరూ అదే వారంలోనే ఐపీఎల్ సిరీస్‌లో ఆడటానికి తిరిగి వచ్చారు. అయితే ఇంత అనిశ్చిత పరిస్థితిలో ఈ ఐపీఎల్ సిరీస్‌లో విదేశీ ఆటగాళ్లను ఆడించాలనే ఒత్తిడిని మిచెల్ జాన్సన్ విమర్శించారు. భారత సరిహద్దులో ప్రస్తుతం యుద్ధం లాంటి పరిస్థితి లేనప్పటికీ మిచెల్ జాన్సన్ ఐపీఎల్ సిరీస్‌ను నిలిపివేయాలని పిలుపునిచ్చారు. దీని గురించి మిచెల్ జాన్సన్ మాట్లాడుతూ.. "మీరు నన్ను భారత్‌కు తిరిగి వెళ్లి ఐపీఎల్ ఆడమని అడిగి ఉంటే కచ్చితంగా వద్దు అని చెప్పేవాడిని. జీవితం, భద్రత చాలా ముఖ్యమైనవని.. జీతం కాదన్నారు. ఇది వ్యక్తిగత నిర్ణయమని చెప్పుకొచ్చాడు. ఎవరినీ తిరిగి వెళ్లి ఆడమని బలవంతం , ఒత్తిడి చేయొద్దన్నాడు. ఐపీఎల్, పీఎస్ఎల్ సిరీస్‌లను ఇప్పుడే ఆపాలి లేదా తదుపరి దశ వైపు వెళ్లాలని మిచెల్ జాన్సన్ సూచించారు. క్రికెట్ ఆస్ట్రేలియా తమ ఆటగాళ్లు సొంత నిర్ణయాలు తీసుకోవచ్చని తెలిపిందన్నాడు. కానీ ఆ నిర్ణయాలు చాలా కష్టంగా ఉంటాయన్నారు. ఆటగాళ్లు ఆడొద్దని నిర్ణయించుకుంటే అది నిరాశపరుస్తుందని.. వ్యాపారంలో ఆర్థిక నష్టం సంభవించే అవకాశం ఉందన్నాడు. కానీ భద్రత అనేది మొట్టమొదటి అంశంగా.. అన్నింటి కంటే ముఖ్యమైన అంశంగా ఉండాలన్నాడు.

# ఎన్నో ఏళ్లుగా దాన్ని గుండెల్లో మోస్తున్నా



ఉప్పెన సినిమాతో డైరెక్టర్ గా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన బుచ్చిబాబు సాన మొదటి సినిమాతోనే నేషనల్ అవార్డును అందుకున్నాడు. ఆంధ్రప్రదేశ్ లోని గోదావరి జిల్లాల్లో పుట్టి పెరిగిన బుచ్చిబాబు కేవలం ఒక్క సినిమాతో ఇంత ఘనత సాధించడం చిన్న విషయమేమీ కాదు. ఉప్పెన తర్వాత రెండో సినిమా పెద్ది కోసం ఏకంగా గ్లోబల్ స్టార్ రామ్ చరణ్‌నే లైన్ లో పెట్టిన బుచ్చిబాబు ప్రస్తుతం ఆ సినిమా పనుల్లో బిజీగా ఉన్నాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో బుచ్చిబాబు పెద్ది సినిమా గురించి మాట్లాడి పలు ఆసక్తికర విషయాలను వెల్లడించాడు. పెద్ది సినిమాను ఆడియన్స్ ముందుకు తీసుకురావడానికి తానెంతగానో ఎదురుచూస్తున్నానని చెప్పిన బుచ్చిబాబు, ఈ సినిమా కథను తాను గత కొన్నేళ్లుగా గుండెల్లో పెట్టుకుని మోస్తున్నానని, ఈ సినిమా కథ క్రికెట్ గురించి మాత్రమే కాదని, సినిమా నేపథ్యం మాత్రేమే ఆట అని, విజయనగరం బ్యాక్ డ్రాప్ లో ఉత్తరాంధ్ర సంస్కృతి, ఆ మాండలికంలో ఎంతో లోతుగా పాతుకుపోయిన పెద్ది లాంటి కథను చేయాలని తనకెప్పట్నుంచో ఉందని బుచ్చిబాబు చెప్పాడు. రెండేళ్ల కిందట చరణ్ తో తాను ఈ కథ చెప్పినప్పుడు ఆయన ఈ క్యారెక్టర్ చేయడానికి అసలు వెనుకాడలేదని, ఈ సినిమా కోసం ఆయనెంతో కష్టపడ్డాడని, పెద్ది కథ చెప్పినప్పటి నుంచి ప్రతీ దాంట్లో చరణ్ ఇన్వాల్వ్ అవుతూ అన్ని విషయాల్లోనూ ఎంతగానో కష్టపడ్డాడని, పెద్ది కోసం చరణ్ కు ఎన్నో లుక్ టెస్ట్‌లు చేసి ఆఖరికి ఇప్పుడు చూస్తున్న లుక్ ను ఫిక్స్ చేశామని బుచ్చిబాబు చెప్పాడు. సెట్స్ లోకి వచ్చాక రామ్ చరణ్ ఎంతో భిన్నంగా ఉంటాడని, ఇంకో టేక్ చేసి ఇంకా బెటర్ అవుట్‌పుట్ ఇవ్వాలని చూస్తుంటాడని బుచ్చిబాబు తెలిపాడు. ఫ్యూచర్ లో తానెలాంటి జానర్ లో సినిమాలు చేసినా అవన్నీ ఎమోషన్స్ తోనే నిండి ఉంటాయని, ఎమోషన్స్ లేకుండా ఒక కథను ఎలా చెప్పాలనేది తనకు తెలియదని, ఆడియన్స్ ఎక్స్‌పెక్టేషన్స్ ను ఛాలెంజ్ చేయడం తనకెంతో ఇష్టమని, అసాధ్యమైన టార్గెట్స్ ను పెట్టుకుని వాటిని చేరుకోవడానికి ప్రయత్నిస్తూ ఉంటానని, గతంలో ఎవ్వరూ ట్రై చేయని వాటిని చేయడమంటే తనకు ఆసక్తి అని బుచ్చిబాబు ఈ సందర్భంగా చెప్పాడు. పెద్ది సినిమాతో ఏఆర్ రెహమాన్ తెలుగు సినిమాకు తిరిగి రావడం ఎంతో సంతోషంగా ఉందని చెప్పిన బుచ్చిబాబు అతనితో పని చేయడం డ్రీమ్ కం ట్రూ మూమెంట్ అని అన్నాడు. పెద్ది కోసం రెహమాన్ తమకు ప్రతి పాటకు 20 నుంచి 30 ఆప్షన్స్ ఇచ్చాడని, ఈ సినిమాలో బ్యాక్ గ్రౌండ్ స్కోర్ పూర్తి భిన్నంగా ఉంటుందని బుచ్చిబాబు వెల్లడించాడు.

# కింగ్ 100వ చిత్రంలో మిస్ ఇండియా?



కింగ్ అక్కినేని నాగార్జున తదుపరి లోకేష్ కనగరాజ్ - రజనీకాంత్ ల కూలీతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ఈ సినిమా ఆగస్టులో గ్రాండ్ గా విడుదలకు సిద్ధమవుతోంది. లోకేష్ తెరకెక్కించిన విక్రమ్ తరహాలో కూలీ కూడా భారీ మ్యాజిక్ చేస్తుందని అందరూ ఉత్కంఠగా వేచి చూస్తున్నారు. ఇదే సమయంలో నాగ్ తన 100వ సినిమాకి ఘనంగా ప్లాన్ చేస్తున్నారన్న సమాచారం ఉంది. అయితే ఇంతలోనే కింగ్ తో మిస్ ఇండియా వరల్డ్ 2023 విజేత నందిని గుప్తా ఒక ఫోటో క్లిక్ లో కనిపించడం రకరకాల ఊహాగానాలకు దారితీసింది. రాజస్థాన్‌లోని కోటకు చెందిన 21 ఏళ్ల నందిని గుప్తాకు తదుపరి వెండితెర ఆఫర్ క్యూలో ఉందని అందరూ ఊహాగానాలు సాగిస్తున్నారు. అది కూడా నాగార్జున లాంటి టాప్ హీరో సరసన ఈ బ్యూటీ అవకాశం అందుకుందని భావిస్తున్నారు. నాగ్ గతంలో సుస్మితాసేన్, ఐశ్వర్యారాయ్ లాంటి అందాల భామలకు తన సినిమాల్లో అవకాశాలు కల్పించారు. ఇప్పుడు మరో మిస్సుకి అవకాశం కల్పించడం ఖాయమైందని అంతా ఊహాగానాలు సాగిస్తున్నారు. అయితే మిస్ నందిని జాక్ పాట్ అందుకుందా లేదా? అన్నది ఇప్పుడే కన్ఫామ్ గా చెప్పలేం. దీనిపై ఇంకా అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతున్న 72వ మిస్ వరల్డ్ పోటీలలో గర్వంగా ప్రాతినిధ్యం వహిస్తున్న మిస్ ఇండియా నందిని గుప్తా భారతదేశానికి మిస్ వరల్డ్ కిరీటాన్ని తీసుకురావడానికి ఒక ప్రయాణాన్ని ప్రారంభించింది. సెప్టెంబర్ 2003లో జన్మించిన నందిని రాజస్థాన్‌లోని కోటాలో నిరాడంబరమైన వ్యవసాయ కుటుంబంలో జన్మించిన బ్యూటీ. అందమైన గ్రామీణ వాతావరణంలో పెరిగిన నందిని ఆవాలు, చిరుధాన్యాల పొలాలలో ఆడుకుంటూ గడిపింది. కోటలోని సెయింట్ పాల్స్ సీనియర్ సెకండరీ స్కూల్ నుండి ముంబైలోని లాలా లజ్‌పత్ రాయ్ కాలేజీలో బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో డిగ్రీ వరకు విద్యా ప్రయాణం సాగింది. పదేళ్ల వయసుకే మిస్ ఇండియా కావాలనే పంతంతో నందిని ఉండేది. నందిని దృఢ సంకల్పం, కృషి 19 సంవత్సరాల వయసులో రాజస్థాన్‌కు ప్రాతినిధ్యం వహిస్తూ ఫెమినా మిస్ ఇండియా 2023 టైటిల్‌ను గెలుచుకోవడానికి దారి తీసింది. ఈ విజయం అనంతరం ఇప్పుడు మిస్ వరల్డ్ పోటీలలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించడానికి మార్గం సుగమం చేసింది. మే 13న హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో ప్రారంభోత్సవ వేడుకతో మిస్ వరల్డ్ 2025 పోటీ మొదలైంది. అవార్డు విన్నింగ్ డిజైనర్ గౌరంగ్ షా రూపొందించిన సాంప్రదాయ దుస్తులలో నందిని ప్రేక్షకులను ఆకర్షించింది. నాగార్జున- రా కార్తీక్ కాంబినేషన్ లోని నాగ్ 100 చిత్రం గ్యాంగ్ స్టర్ డ్రమా నేపథ్యంలో రక్తి కట్టించనుందని తెలుస్తోంది.

# 'హనుమాన్' నిర్మాత... బిగ్ మల్టీస్టారర్ ప్లాన్

తేజ సజ్జా, ప్రశాంత్ వర్మ కాంబోలో రూపొంది 2024 సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'హనుమాన్' సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. హనుమాన్ సినిమాతో నిర్మాత కె.నిరంజన్ రెడ్డి భారీ లాభాలు దక్కించుకున్నాడు. హనుమాన్ ఇచ్చిన జోష్‌తో వరుస ప్రాజెక్ట్‌లను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు గాను ప్రయత్నాలు చేస్తున్నాడు. అందుకోసం ఇప్పటికే ఏర్పాట్లు కూడా మొదలు పెట్టాడు. హనుమాన్ తర్వాత రెండు మూడు చిన్న సినిమాలను షురూ చేసిన నిర్మాత కె నిరంజన్ రెడ్డి త్వరలోనే ఒక భారీ మల్టీస్టారర్ సినిమాను పట్టాలెక్కించేందుకు గాను ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం అందుతోంది. అభిరుచి గల నిర్మాతగా నిరంజన్ రెడ్డి పేరు దక్కించుకున్నాడు. ముందు ముందు కూడా వైవిధ్యభరిత కమర్షియల్ సినిమాలను నిర్మించాలని ఆయన భావిస్తున్నాడట. ఆ క్రమంలో భాగంగా ఎన్నో కథలు విన్న నిర్మాత నిరంజన్ రెడ్డి ఎట్టకేలకు ఒక భారీ మల్టీ స్టారర్ కథకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని సమాచారం అందుతోంది. టాలీవుడ్



వర్గాల ద్వారా అందుతున్న సమాచారం ప్రకారం విభిన్న చిత్రాల దర్శకుడిగా పేరు సొంతం చేసుకున్న విఐ ఆనంద్ దర్శకత్వంలో నిరంజన్ రెడ్డి సినిమాను నిర్మించేందుకు గాను రెడీ అవుతున్నాడు. వీరిద్దరి మధ్య ఇప్పటికే రెండు మూడు సార్లు చర్చలు జరిగాయని, కథ విషయంలో ఇద్దరి మధ్య ఒక ఒప్పందం కూడా జరిగిందనే వార్తలు వస్తున్నాయి. దర్శకుడు విఐ ఆనంద్ 2014లో హృదయం ఎక్కడున్నది సినిమాతో దర్శకుడిగా పరిచయం అయ్యాడు. ఆ సినిమా అంతగా ఆడక పోయినా వెంటనే సందీప్ కిషన్‌తో టైగర్ సినిమాను చేసే అవకాశం దక్కించుకున్నాడు. భారీ అంచనాల నడుమ వచ్చిన టైగర్ సినిమా బాక్సాఫీస్ వద్ద బొక్కబోర్లా పడింది. ఆ తర్వాత ఎక్కడికి పోతావు చిన్నవాడ సినిమాను రూపొందించాడు. నిఖిల్ హీరోగా నటించిన ఆ సినిమాకు విమర్శకుల నుంచి ప్రశంసలు దక్కాయి. సినిమా బాగుందే అంటూ చాలామంది సినిమా గురించి మాట్లాడారు. కథ, కాన్సెప్ట్ విభిన్నంగా ఉండటంతో పాటు థ్రిల్లర్ ఎలిమెంట్స్‌ను డీసెంట్‌గా డీల్ చేసిన విధానం బాగుందని అంతా అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆ తర్వాత ఆనంద్ దర్శకత్వంలో ఒక్క క్షణం, డిస్కో రాజా, ఊరు పేరు భైరవ కోన సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. కమర్షియల్‌గా బిగ్ సక్సెస్‌లు దక్కకున్నా దర్శకుడిగా ఆనంద్‌కి గుర్తింపు లభించింది. అందుకే ఆయన దర్శకత్వంలో నటించేందుకు యంగ్ హీరోలు ఆసక్తి చూపిస్తూ ఉంటారు. కనుక మల్టీస్టారర్ సినిమాను ఆనంద్ దర్శకత్వంలో నిర్మించేందుకు గాను నిర్మాత కె.నిరంజన్ రెడ్డి రెడీ అవుతున్నాడు. ఇప్పటికే ఇద్దరు ముగ్గురు హీరోలతో చర్చలు జరిగాయని, క్రేజ్ ఉన్న హీరోలను పట్టుకోవడం కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని సమాచారం అందుతోంది. త్వరలోనే ఈ మల్టీస్టారర్‌కి సంబంధించి పూర్తి వివరాలను దర్శకుడు విఐ ఆనంద్, నిర్మాత కె.నిరంజన్ రెడ్డి లు అధికారికంగా వెల్లడించే అవకాశాలు ఉన్నాయి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM